# మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల సందర్శన



16లో..

**మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల సందర్శనకు నేడు వస్తున్న మంత్రుల పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం..



# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 29, డిసెంబర్ 2023 | 16 పేజీలు


# ప్రజాపాలనలో... తొలి అడుగు





- జిల్లా వ్యాప్తంగా తొలిరోజు గ్రామ సభలు ప్రారంభం
- అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అందించేందుకు చర్యలు
- వినతులు స్వీకరించిన ఎమ్మెల్యేలు
- మొదటి రోజు 8,600 దరఖాస్తుల స్వీకరణ

వివరాలు 2లో..

**దరఖాస్తుల స్వీకరణ**

అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలను అందించాలనే లక్ష్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. జిల్లా పరిధిలోని గ్రామ పంచాయతీలు, వరంగల్ మహానగర పాలకు సంస్థ పరిధిలోని 32 డివిజన్లలో నిర్వహించే ప్రజాపాలన గ్రామ, వార్డు సభల నిర్వహణకు ముగ్గురు నోడల్ ఆఫీసర్లను కూడా నియమించారు. వీరి పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి. వరంగల్ ఆర్డీవో వాసు చందర్, నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, వరంగల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి నోడల్ ఆఫీసర్లగా వ్యవహరిస్తున్నారు. అలాగే 13 మందిని మండల స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. జిల్లాలోని ఆయా మండలాల పరిధిలోని పలు గ్రామ పంచాయతీ కార్యాల యాల వద్ద ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాపాలన ఆరు గ్యారంటీల దరఖాస్తులు అధి కారుల స్వీకరించిన అనంతరం దరఖాస్తుదారులకు రసీదులను అందజేశారు. దరఖాస్తులను అందజేసేందుకు వచ్చే మహిళల, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా కౌంట ర్లను సిద్ధం చేశారు.

*ప్రభాతవార్త, వరంగల్ :*

ప్రజాపాలనపై తొలి అడుగు పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసేందుకు గురు వారం శ్రీకారం చుట్టారు. పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన వారు తొలిసారిగా ప్రజల్లో వెళ్లేందుకు ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించారు. జిల్లాలో గ్రామ సభల నిర్వాహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేశారు. గురువారం జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యే. అధికారులు అట్టహాసంగా ప్రారంభించారు.

**ఎమ్మెల్యేతో ప్రారంభం**

గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్‌లో పరిధిలో 1వ డివిజన్ పలివెల్పుల గ్రామంలో ప్రజాపాలన దర ఖాస్తుల స్వీకరణ కార్య క్రమాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ప్రారంభించారు. అలాగే నర్సంపేట పట్టణంలో 1 వ వార్డులో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరయై వినతులు స్వీకరించారు. గ్రేటర్ వరంగల్ 11వ డివిజన్‌లోని జీడబ్ల్యూఎంసీ ఇండోర్ స్టేడి యంలో ప్రజాపాలన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణను మునిసిపల్ కమి షనర్ షేక్ రిజ వాన్ బాషా

2లో..

# రాజకీయాలకతీతంగా ప్రతి పేదకి ప్రభుత్వ పథకాలను అందజేస్తాం



- భూసర్వే నిర్వహించి అర్హులకు పట్టాలు పంపిణీ చేస్తాం
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా
- జిల్లాలో ప్రారంభమైన ప్రజాపాలన
- గణపురంలో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

16 పేజీలో

*గణపురం, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం గణపురం మండలకేంద్రంతో పాటు మండలంలోని ధర్మరావుపేట, భూపాలపల్లి మండలం ఎస్ఎం కొత్తపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొన్నారు. గ్రామసభలో ప్రజాపాలన కార్యక్రమం ఉద్దేశ్యంను వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రజలకు పంపిన సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. అనంతరం గణపురం మండలకేంద్రంలో లబ్ధిఆరులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అదనపు ఎస్పీ సురేష్

# ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

గురువారం నుంచి ప్రారంభమైన ప్రజాపాలన ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం జనగామ పట్టణంలోని రెండవ వార్డు, పెంబర్తి గ్రామపంచాయతీ కార్యా లయం, దేవరుప్పుల మండలం బంజర పల్లితండా, లింగాల ఘణపురం మండలం, నెల్లుట్ల జీపీ కార్యా లయాలలో ఏర్పాటుచేసిన కేంద్రాలను అదనపు కలెక్టర్ పర్మర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు.

# సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయుసికి గుర్తింపు హోదా




- సత్తా చాటిన ఐఎన్‌టియుసి

8లో..

*భూపాలపల్లి, డిసెంబర్28, ప్రభాతవార్త*

సింగరేణిలో ఏడవ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో బుధవారం జరిగిన హోరాహోరి పోరులో గుర్తింపు సంఘంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గెలుపొందింది. కేంద్ర కార్మిక శాఖ ఆద్వర్యంలో రహస్య బ్యాలెట్ పద్దతిలో ఈ ఎన్నికలు జరగగా, సింగరేణిలోని 11 డివిజన్‌ల పరిధిలో 39805 మంది ఓటర్లు ఉండగా బుధవారం జరిగిన ఎన్నికల్లో సింగరేణి వ్యాప్తంగా 37451 మంది కార్మికులు ఇందులో ఏఐటియుసి 16177, ఐఎన్‌టియుసి 14178, సీఐటియు 3710, టీబీజీకేఎస్ 1298, హెచ్ఎంఎస్ 947, బిఎంఎస్ 917 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 11 ఏరియాల్లో ఆరు చోట్ల ఐఎన్‌టియుసి, ఐదు చోట్ల ఏఐటియుసి ప్రాతినిధ్య హోదాను దక్కించు కున్నాయి. గతంలో గుర్తింపు సంఘంగా కొనసాగిన ....

# ప్రజాపాలనలో తొలి అడుగు

మొదటి పేజీ తరువాయి:

ప్రజాపాలనపై తొలి అడుగు పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసేందుకు గురువారం



శ్రీకారం చుట్టారు. పదేళ్ల తర్వాత అధికారాలోకి వచ్చిన వారు తొలిసారిగా ప్రజల్లో వెళ్లేందుకు ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించారు. జిల్లాలో గ్రామ సభల నిర్వాహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేశారు. గురువారం జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యే. అధికారులు అట్టహాసంగా ప్రారంభించారు.

షేక్ రిజవాన్ బాషా పరిశీలించారు. వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ జివాకడే గీసుగొండ మండలం కోణాయి మాకుల, నందనాయక్ తండాలో ప్రజాపాల కార్యక్రమాన్ని పారంభించారు. ఆయ మండలాల లోని స్పెషల్ ఆఫీసర్లు గ్రామపంచాయతీలో ప్రజాపాలన



దరఖాసుతలను స్వీకరించారు.

### మొదటిరోజు విశేష స్పందన

ప్రజాపాలన కార్యక్రమంలో తొలిరోజు విశేష స్పందన లభించింది. జిల్లా వ్యాప్తంగా 8,600 దరఖాస్తులను స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా గురువారం 391 గ్రామ సభలను నిర్వహించారు. ఇందులో రూరల్ ప్రాంతంలో 323 గ్రామ సభలు, అర్బన్ ప్రాంతంలో 68 గ్రామ సభలు నిర్వ హించా మని అధికారులు తెలిపారు.

# ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను తనిఖీచేసిన కలెక్టర్

మొదటి పేజీ తరువాయి:

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ ప్రజాపాలన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా గురువారం సీఎం సందేశం చదివి వినిపించి కార్యక్రమాలను ప్రారంభించినట్లు, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులను నియమించి దరఖాస్తు దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు తగిన చర్యలు తీసుకుని అన్ని ఏర్పాట్లు కల్పించామని దరఖాస్తుదారులు ఫారాలను సంబంధిత కేంద్రాల వద్దనే తీసుకో వాలని, దరఖాస్తులు తగినన్ని అందు బాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. కొన్ని జిరాక్స్ సెంటర్లు అభ్యర్థుల నుంచి అధిక ధరలకు



దరఖాస్తుల విక్రయం, దరఖాస్తుల జిరాక్స్ ధరలు పెంచి ఇబ్బందులకు గురిచేస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో సంబంధిత కేంద్రాల వద్దనే దరఖాస్తు ఫారాలను తీసుకోవాలని, ఏమైనా సందేహాలు సలహాలు కోసం ప్రత్యేక హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మూడు నియోజకవర్గాల పరిధిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజా పాలన ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలు ప్రారంభమై కొనసాగు తున్నాయని అధికంగా లబ్ధి దారులు ఉన్నచోట ప్రత్యేక ఏర్పాట్లు చేసి చివరి దరఖాస్తు తీసుకునేంత వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని, దరఖాస్తు దారులు ఎలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేకుండా అన్ని చర్యలు తీసు కుంటు న్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆయన వెంట ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ సుహాసిని, డీఎస్‌వో రోజారాని, డీఈవో రాము, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, డీఎంఓ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా పాలనను ప్రారంభించిన జడ్పీ వైస్ చైర్మన్

ఐనవోలు,డిసెంబర్28,ప్రభాతవార్త



మండలంలోని రాంనగర్ గ్రామంలో నిర్వహి ంచిన గ్రామ సభలో ప్రజా పాలనలో భాగంగా అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తు ఫామ్‌ల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. లింగమోరిగూడెం గ్రామంలో తహశీల్దార్ విక్రమ్‌కుమార్ నేతృత్వంలో లబ్దిదారుల నుండి దరఖాస్తులను తీసుకున్నారు. రెండు క్లస్టర్ల వారిగా నిర్వహి ంచిన ప్రజా పాలన గ్రామ సభల్లో రాంనగర్‌లో 251, లింగ మోరి గూడెంలో 124 రాగా మొత ్తం 375 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగేశ్వ ర్‌రావు, ఎంపీవో రఘుపతిరెడ్డి, ఏవో అడప కవిత, సెర్ప్ ఏపిఎం చీకటి రాజ్‌కుమార్, డిప్యూటి తహశీల్దార్ రమేష్, సర్పంచ్‌లు బోయినపలి ్ల శ్రీనివాస్‌రావు, మారపల్లి వెంకట్‌రెడ్డి, ఎస్సై వంగాల నవీన్‌కు మార్, ఏఎస్ఐ సత్య నారాయణ, సెర్ప్ సీసీలు, ఉపసర్పంచ్ సుధాకర్, నాయకులు బుచ్చిరెడ్డి, రాకేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నడికూడ,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నడికూడలో ఘనంగా జరిగాయి. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకుల ఆద్వర్యంలో నడికూడలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగుర వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సుపరిపాలన సాగు తుందన్నారు. ప్రజల వద్దకే పాలన సాగేలా ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరుగ్యారంటీ హామీలను నెరవేర్చేందుకు ప్రతీ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి సహకారంతో పరకాల నియెజక వర్గం అభివృద్ది జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల ప్రధాన కార్యదర్శి మలహాల్‌రావు, గ్రామ కమిటి అద్యక్షుడు తాళ్ల నవీన్, నాయకులు వాంకె రాజయ్య. ఏండిగ రాజేశ్వర్‌రావు, నాయకులు దుప్పటి అయిలయ్య మండల యూత్ నాయకులు రావుల సురేష్, తాళ్లపల్లి యుగేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నడికూడ మండలంలోని ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ జెండా ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు.

## నిష్పక్షపాతంగా జంతువధశాలల వేలం

### బల్దియా అదనపు కమిషనర్ రషీద్

ప్రభాతవార్త, వరంగల్ :

నిష్పక్షపాతంగా జంతువధశాలల వేలం నిర్వహించిన్నట్లు బల్దియా అదనపు కమిషనర్ రషీద్ తెలిపారు. నగరపరిధిలోని మూడు జంతువధశాలల నిర్వహణ కోపం బల్దియా ప్రధాన కార్యాలయంలో గురువారం నిర్వహించిన బహిరంగల వేలంలో ఆయన హాజరై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్దియా పరిధిలోని వరంగల్, హనుమ కొండ, కాజీపేటలోని జంతువధశాలల నిర్వహణకు బల్దియా తరుపున బహిరంగ వేలం నిర్వహించామని తెలిపారు. వరంగల్ జంతువధశాల వేలంలో ఐదుగురు పాల్గొనగా, రూ7,37,500లకు వాడిక నాగరాజు దక్కించు కున్నారని చెప్పారు. హనమకొండ జంతువధశాల నిర్వహించిన వేలంలో ఇద్దరు పాల్గొనగా 6,22,400లకు ఎండి. ఫకిర్‌పాషాకు, అలాగే కాజీపేట జంతు వధశాల వేలం కోసం ఇద్దరు పాల్గొనగా రూ. 2,11,100లకు ఎండీ. సర్వర్ దక్కించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎం హెచ్‌వో డాక్టర్ రాజేష్, వెటర్నరీ అధికారి డాక్టర్ గోపాల్‌రావు, సూపరింటెండెంట్ దేవేందర్ పాల్గొన్నారు.

## ఆడపిల్లల లోటు సమాజానికి చేటు

మహబూబాబాద్,డిసెంబర్28,ప్రభాతవార్త



ఆడపిల్లల లోటు సమాజానికి చేటు అని జిల్లా వైద్యాధికారి అంబరీష అన్నారు. గురువారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో స్త్రీ, పురుషులు ఇరువురు సమానమే అని వారి మధ్య వివక్షత చూపకూడదన్నారు. నిజానికి స్త్రీ పురుషునికంటే ఏ విషయంలో తక్కువ కాదని నేడు అన్ని రంగాల్లో స్త్రీలు పురుషులతో సమానంగా పోటీపడుతున్నారని కాని ఈరోజు వరకు ఆడ శిశువుల పట్ల అనాధరణ ఇంకా తగ్గలేదన్నారు. పుట్టబోయేది ఆడ శిశువు అని తెలియగానే కొన్ని సందర్భాల్లో గర్భస్రావానికి కొన్ని కుటుంబాలు సిద్ధపడుతున్నాయని గర్భస్రావం చట్టరిత్యం నేరం అన్నారు. గర్భస్త పిండ పరీక్ష ప్రక్రియ నివారణ 1994లో చట్టం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్, ఇమేజింగ్ సెంటర్లు ఆసుపత్రులు ప్రత్యక్షంగా, పరోక్షంగా గాని ఆడ, మగ అని చెప్పినచో చట్టరిత్యా మూడు సంవత్సరాలు జైలుశిక్ష, 10వేల జరిమానా విదించడం జరుగు తుందన్నారు. రెండోసారి పాల్పడితే రూ.50వేల జరిమానా, 5 సంవత్సరాల జైలుశిక్ష ఉంటుందన్నారు. ఈ దురాచార నిర్మూలనకై ప్రతి పౌరుడు అవగాహనపెంచుకోవాని కోరారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ నాగవాణి, డాక్టర్ బాలునాయక్, ఎన్‌జివో ప్రతినిధి వెంకటేష్, హెల్త్ ఎడ్యుకేటర్ మహేందర్, కెవి రాజు, పురుషోత్తం, కృష్ణార్జునరావు, శ్రావణ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మరణించిన ఉపేంద్ర కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్



వరంగల్ తూర్పు నియోజక వర్గ 33వ డివిజన్‌కు చెందిన వైట్ల ఉపేంద్ర ఇటీవల అకాల మరణం చెందారని తెలుసు కుని కొండా దంపతులు ఆదేశానుసారం వైట్ల ఉపేంద్ర కుటుంబాన్ని కొడం శివకృష్ణ, కాంగ్రెస్ నాయకులు పరా మర్శించి ఆర్థిక సాయం చేయ డంతో పాటు వారి కుటుంబానికి అండగా ఉంటామని అధైర్యపడ వద్దని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కత్తెరశాల శ్రీధర్, మెంగని నరేష్, బైరి ప్రతాప్, శరత్ వైట్ల, రవుల కొలను రేణుక, పుష్పలత, సూరం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ల వారీగా ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్లు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

గ్రేటర్ వరంగల్ మహానగరంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని గురువారం డివిజన్ల వారీగా స్థానిక కార్పొరేటర్లు ప్రారంభించి ఆరు గ్యారంటీల ప్రజా పాలన దరఖాస్తులను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం చేపట్టిన అభయ హస్తం ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, బస్వరాజు కుమారస్వామి, గందె కల్పన, నవీన్, సురేష్ కుమార్ జోషి, కావటి కవిత, ఆకుతోట రామ తేజస్విని శిరీష్, చింతాకుల అనిల్, ముష్కమల, అరుణ సుధాకర్, పల్లం పద్మ రవి, బాలిన సురేష్, వస్కులబాబు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందేలా చేస్తాం

**- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**- ఇంటింటికి సౌభాగ్యం ఇందిరమ్మ పథకాలు**




**దుగ్గొండి, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రతి ఇంటికి ఇందిరమ్మ ఫలాల పాలనలో మాదిరిగా సౌభాగ్యం వెల్లివిరిసేలా కృషి చేస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని బొబ్బిరోనిపల్లి, మదిరె మండపల్లి, రాజ్యతండా, మైసంపల్లి గ్రామాల్లో గురువారం ప్రజాపాలన అభయహస్తం, ఆరు గ్యారంటీ దరఖాస్తుల స్వీకరణ గ్రామ సభ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు అధైర్యపడొద్దని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా పాటుపడుతామన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ప్రజాపాలనను అందించడమే సోనియాగాంధీ లక్ష్యమన్నారు. గత పాలకులు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం అయ్యారన్నారు. అనంతరం ఆరు గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బుర్రి సునీత, శంకేషి శోభ కమలాకర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఎస్ఐ మధుసూధన్, ఏఈవో విశ్వశాంతి, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అంగన్వాడీ సూపర్‌వైజర్ శ్రీదేవి, ఏపిఎం రాజ్‌కుమార్, సిసి బాబు, పంచాయతీ కార్యదర్శులు ఎస్.కే.యాస్మిన్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన అభయహస్తం కార్యక్రమం

**-ఆరుగ్యారెంటీల పథకం కోసం**

**బారులు తీరిన జనం**

**నల్లబెల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల వద్దనే పరిపాలన కొనసాగించాలని పేర్కొంటూ ప్రారంభించిన ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా అభయహస్తం పథకం కార్యక్రమం మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన మామిండ్లవీరయ్యపల్లి, మేడపల్లి, అర్షనపల్లి, ఆరు వయ్యపల్లి, దస్తగిరిపల్లి, ధర్మారావుపల్లి గ్రామాలలో గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేష్, ఎంపిడివో విజయ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్‌లు గ్రామస్తుల నుండి ఆరు గ్యారంటీలకు సంబంధించిన అభయహస్తం దరఖాస్తు పత్రాలను స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అర్హత గల ప్రతి నిరుపేదకు అభయహస్తానికి సంబంధించిన ఆరు గ్యారంటీ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ ఈ కార్యక్రమ నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు



**దుగ్గొండి, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు రోటరి క్లబ్ ఆధ్వర్యంలో ఆల్ఇన్ వన్ పుస్తకాలు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. రోటరి క్లబ్ నిరుపేద విద్యార్థులకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందిస్తారన్నారు. 49మంది పదో తరగతి విద్యార్థులకు ఆల్ఇన్‌వన్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు మండల శాఖ అధయక్షుడు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు జనార్ధన్, శ్రీనివాస్, ఎస్.కే.హైమద్, వీరభద్రయ్య, సత్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



**నెక్కొండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

మండలంలోని బంజరుపల్లి ఎస్సీ కాలనీకి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిసిన వారిని పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గాలి అనిల్, సుమలత, మందరాజు, సునీత, మంద శ్రావణ్, గాలి పుష్పస్వామి, మంద రాజ్‌కుమార్, మంద రమేష్, రామగిరి సుదర్శన్, గాలి బాబు, గాలి యాకలక్ష్మి, జన్ను నర్సయ్య, మాసాని ప్రకాశమ్, గాలి లింగయ్య, తల్ల మల్లేష్, తడుగుల వీరస్వామి, గజ్జల అనిల్, మోహన్, వెంకటయ్య తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టిన ట్రాక్టర్.. తప్పిన పెనుప్రమాదం



**గార్ల, డిసెంబర్28 ప్రభాతవార్త:**

అతివేగంలో డ్రైవింగ్ చేస్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టిన సంఘటన మండలంలో గురువారం జరిగింది. స్థానికులు, విద్యుత్‌శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామంలోని అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్‌ను నిర్లక్ష్యంగా వేగంగా నడుపుతు ఓమూలమలుపు వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టడంతో విద్యుత్ స్థంభం విరిగిపడటంతో విద్యుత్ తీగలు ట్రాక్టర్‌పై తెగిపడ్డాయి. తెగిపడిన విద్యుత్ తీగలతో ఎటువంటి ప్రమాదం, ప్రాణహాని జరగకపోవడంతో డ్రైవర్, స్థానిక ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. సమాచారం అందుకున్న విద్యుత్ ఏఈ, అధికారులు మహేందర్‌బాబు ఆధ్వర్యంలో విరిగిన విద్యుత్ స్థంబం స్థానంలో కొత్తస్థంబం ఏర్పాటుచేసి, తీగలను మరమ్మతులు చేపట్టినారు.

## దుగ్గొండి మండల సభ వాయిదా




**దుగ్గొండి, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమం విజయవంతం చేయడానికి రాష్ట్ర వ్యాప్త షెడ్యూల్‌లో భాగంగా మండల సర్వసభ్య సమావేశం గ్రామాల్లో ఆరు గ్యారంటీ పథకాల గ్రామ సభలు నిర్వహిస్తున్నందున మండల సర్వసభ్య సమావేశం వాయిదా వేస్తున్నట్లు ఎంపిడివో కృష్ణప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల కొరత లేకుండా చూడాలి



**ఖానాపురం, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల కొరత లేకుండా చూడాలి అని ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర 27వ మార్క్ ఫెడ్ పాలకవర్గ సమావేశం రాష్ట్ర చైర్మన్ గంగారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వ్యవసాయ శాఖ కమీషనర్ కలెక్టర్ గోపి, మార్క్ ఫెడ్ ఎండి భాస్కర్ రెడ్డి పాల్గొన్న సమీక్ష సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి వరంగల్ జిల్లాల ఓడిసిఎంఎస్ చైర్మన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ రామస్వామి నాయక్ మాట్లాడుతూ యాసంగి సీజన్‌కు గాను వరంగల్ జిల్లాలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎరువుల కొరత లేకుండా చూడాలని బోర్డ్ మీటింగ్‌లో కోరారు నా సొంత నియోజకవర్గమైన నర్సంపేట ప్రాంతంలో మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి గోదారి జలాలు నర్సంపేట ప్రాంతానికి తీసుకొచ్చారని దీంతో ఈ ప్రాంతం పూర్తి వ్యవసాయ ఆధారిత ప్రాంతంగా నిలబడిందని, దీనికి తగ్గట్టుగా ఎరువుల కొరత లేకుండా సరఫరా జరిగే విధంగా కృషి చేయాలని కోరారు.

## పాఠశాలకు బెంచీల బహూకరణ



**చెన్నారావుపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

మండలంలోని జల్లి కాలనీ ప్రాథమిక పాఠశాలకు దాతలు గురువారం బెంచీలను బహూకరించారు. హన్మకొండకు చెందిన బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ సంస్థ చైర్మన్ తోట రఘు ఆధ్వర్యంలో పాఠశాలకు బెంచీలు అందించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న నోడల్ ఆఫీసర్ బైరి సరళ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం పాఠశాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ మేరకు సంస్థ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఉమ, కాంప్లెక్స్ హెచ్ఎం పాపమ్మ, పాఠశాల హెచ్ఎం హమీదాబాను, ఉపాధ్యాయులు మాధురి, సరోజ, ఎస్ఎంసి చైర్మన్ అశోక్, అంగన్వాడీ టీచర్ లక్ష్మిబాయి, సిఆర్‌పిలు సంపత్, స్వామి తదితరులు ఉన్నారు.

## బడి బయటి విద్యార్థులపై సిఆర్‌పిల సర్వే

**చెన్నారావుపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

పాఠశాలకు వెళ్లకుండా బడిబయట తిరుగుతున్న విద్యార్థులపై సిఆర్‌పిలు సర్వే కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా జల్లి కాలనీలో సిఆర్‌పిలు కాలనీలో ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ మేరకు ఇంటివద్దే ఉంటు =న్నటువంటి చరణ్, రాము అనే విద్యార్థులను వారు గుర్తించారు. వారిని స్థానిక చెన్నారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాయిన్ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం పాపమ్మ మాట్లాడుతూ ఏ ఒక్క విద్యార్థి ఇంటివద్ద ఉండకూడదన్నారు. అలాంటి వారిని గుర్తించి పాఠశాలలో చేర్పించాలన్నారు. ఇందుకు తల్లిదండ్రులు తమవంతు సహకారం అందివ్వాలన్నారు. కాగా సిఆర్‌పిలు సంపత్, స్వామిలను హెచ్ఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమాదేవి, శ్రీనివాస రెడ్డి, అనుపమ, నిర్మలదేవి, సిబ్బంది రంజిత్, స్వర్ణలత ఉన్నారు.



# ఐదు గ్యారంటీల అమలుకు గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ

**-అర్హులైన వారు పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి**

**-కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్**

కాటారం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తంలో భాగంగా ఐదు గ్యారంటీల అమలు కోసం గురువారం కాటారం మండలంలోని ఆరు గ్రామ పంచాయతీలలో గ్రామసభలను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించినట్లు కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం 8గంటల నుండి కాటారం మండలంలోని ఆరు గ్రామ పంచాయతీలైన వీరాపూర్, బయ్యారం, మద్దులపల్లి, ప్రతాపగిరి, ధర్మసాగర్, ధన్వాడ గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, టీం లీడర్స్ దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. గురువారం నుండి జనవరి 6వ తేదీ వరకు చేపట్టిన మహలక్ష్మీ, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకముల కొరకు ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలో దరఖాస్తులు స్వీకరణ కోసం ప్రజాపాలన కార్యక్రమంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమాలు పర్యవేక్షణలో ఆర్డీఓ నారాయణ, మండల ప్రత్యేకాధికారి సంజీ వరావు, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్య, డిఈ రమేష్, తాసిల్దార్ నాగరాజు, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ రాజశేఖర్, అధికారులు, ప్రజాప్రతినిధులు దరఖాస్తులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, టీం లీడర్స్ పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గణపురం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరణకు ఏర్పాట్లు చేయగా, ముఖ్యఅతిధిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హజరై జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులకు, కార్యకర్తలకు కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, మాజీ జడ్పీటీసీ ముత్యాల రాజయ్య, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, ఎండి చోటేమియా, మామిళ్ల మల్లిఖార్జున్ గౌడ్, ఒద్దుల అశోక్ రెడ్డి, ఒరుగంటి కృష్ణ, పోశాల మహేష్, దూడపాక దుర్గయ్య, నేరెళ్ల శంకర్, వడ్లకొండ నారాయణ, గుజ్జ గంగాధ ర్‌రావు, మామిళ్ల రామ్మోహన్, యూత్ కాంగ్రెస్ నాయకులు శివ, బోలో శ్రీకాంత్, జానీ తదితరులు పాల్గొన్నారు.






## తొలిరోజు దరఖాస్తుల వెల్లువ..

**-ప్రజాపాలనలో గ్యారంటీల కోసం దరఖాస్తులు**

మల్హర్‌రావు, డిసెంబర్ 28, ప్రభాతవార్త



ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు మండలంలోని మల్లంపల్లి, కొండంపేట, దుబ్బపేట, చిన్నతుండ్ల, ఇప్పల పల్లి, అడువాలపల్లి గ్రామాలలో నిర్వహించిన ప్రజావేదికలో ప్రజలు ప్రభుత్వం ప్రకటించిన ఐదు గ్యారంటీల కోసం అర్హులైన వారు దరఖాస్తులు చేసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా దరఖాస్తుల స్వీకరణ జరిగింది. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అవినాష్, తాసీల్దార్ శ్రీనివాస్, యంపిడిఓ నరసింహామూర్తి, యంపిఓ విక్రమ్ కుమార్, కొయ్యూర్ ఎస్సై వడ్లకొండ నరేష్, మండల వ్యవసాయాధికారి అత్తే సుధాకర్, ఆయా గ్రామాల సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవానికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు

మల్హర్‌రావు, డిసెంబర్ 28, ప్రభాతవార్త



భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహారాష్ట్రలోని నాగపూర్ కార్ల మండలంలో నిర్వహించే ఆవిర్భావ వేడుకలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితల రాజయ్య, ఎంపిపి చింతలపల్లి మలహర్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో భారీగా కాంగ్రెస్ శ్రేణులు సభకు తరలి వెళ్లారు. ఈకార్యక్రమానికి యూత్ అధ్యక్షుడు గద్దం క్రాంతి, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వెల్పుల రవి, ఎస్సీసెల్ అధ్యక్షుడు రాజసమ్మయ్య, జిల్లా యూత్ నాయకుడు సవేందర్, పుప్పాల రాజు, మేడగోని చంద్రమౌళి, మాచర్ల గణపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కాటారం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

కాటారం మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి తీపి పంచకాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పసుల మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, శంకరాంపల్లి సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, జాడీ రాజేష్, రాజీర్, కిరణ్, అమీర్, నర్సింగరావు, విక్రమ్, ప్రభాకర్, శ్రీనివాస్, మహేందర్, భషీర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గండ్ర జ్యోతి



గణపురం, డిసెంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని బసవరాజు పల్లి గ్రామానికి చెందిన గ్రామం లో మార్త స్వరూప-శ్రీనివాస్‌ల మూడవ కూతురు సౌమ్య- తరుణ్ వివాహ వేడుకకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హజరై దంపతులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహరావు, మండల పార్టీ అధ్యక్షుడు మోడీ కరుణాకర్ రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కుమారస్వామి, తోట శ్రీనివాస్, ఉడుత సాంభయ్య, పేరాల దేవేందర్ రావు, మార్త సుధాకర్, గ్రామ కమిటీ అధ్యక్షులు చౌదరి రాజయ్య, శివాజీ పాల్గొన్నారు.

## ప్రజాపాలనకు దరఖాస్తులు స్వీకరణ

పర్వతగిరి, డిసెంబర్ 28, ప్రభాతవార్త

ఏనుగల్లు గ్రామంలో అభయహస్తం 6 గ్యారంటీల ప్రజాపాలన గ్రామ సభ సమావేశం మరియు దరఖాస్తులను గ్రామ పంచాయతీ ఆవరణలో జనవరి 3,బుధవారం తీసుకోవడం జరుగుతుంది.దరఖాస్తు ఫారంలను మీ ఇంటికి వచ్చి మన గ్రామ పంచాయతీ సిబ్బంది శుక్రవారం నుండి మీ ఇంటి దగ్గరకి వచ్చి దరఖాస్తులు ఇస్తారు.కావున ఎవరు ఇబ్బంది పడవద్దు.అందరు సహకరించగలరు.జనవరి 3 నుండి జనవరి 6 వరకు అప్లికేషన్స్ గ్రామ పంచాయతీలో తీసుకోవడం జరుగుతుంది.

## గ్రామాల్లో మొదలైన ప్రజాపాలన గ్రామ సభలు

ఖానాపురం, డిసెంబర్ 28, ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రజలకు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలు గురువారం ఆర్డీవో కృష్ణవేణి మండలంలోని యాపచెట్టుతండా, భద్రుతండా, నాజితండా, కొడ్తిమాట్‌తండాలలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రజలందరు గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాలను అర్హులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుమనవాణి, ఏవో శ్రీనివాస్, ఆర్ఐ సత్యనారాయణ, ఏపిఎం సుధాకర్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం సహాయం

నల్లబెల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త



మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన కలిమి లచ్చమ్మ ఇటీవల మృతిచెందగా ఆ కుటుంబానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం స్థానిక కాంగ్రెస్ నాయకులు 50 కిలోల బియ్యాన్ని మృతురాలి కుటుంబానికి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, నారక్కపేట నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు విభాగంలో మూడ్ రాజుకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 28 ప్రభాతవార్త



కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగానికి చెందిన మూడ్ రాజుకు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ మూడ్ రాజు "వరంగల్ జిల్లా గిరిజన సాహిత్య సాంస్కృతిక అణుశీలన" అనే సిద్ధాంత గ్రంథాన్ని ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో పూర్తిచేశారు. ములుగు జిల్లా వెంకటేశ్వరపల్లి (శివతండా) గ్రామపంచాయతీకి చెందిన డాక్టర్ మూడ్ రాజును విద్యార్థులు స్కాలర్లు అధ్యాపకులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మహముత్తారం, డిసెంబర్ 28, ప్రభాతవార్త



మహముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన ముకులోత్ సమ్మయ్య నాయక్(55) అనే వ్యక్తి బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈమేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బోర్లగూడెం గ్రామానికి చెందిన ముకులోత్ సమ్మయ్య నాయక్ అనే వ్యక్తి పెగడపల్లి గ్రామానికి ఫంక్షన్‌కి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో బోర్లగూడెం గ్రామ శివారులోని ఆంజనేయస్వామి టెంపుల్ వద్ద తన టివిఎస్ ఎక్స్ఎల్ అదుపుతప్పి పక్కన గల కల్వర్టును ఢీకొనడంతో తలకు, కాలుకు రక్త గాయాలు అయి చనిపోయినట్లు తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మహముత్తారం(అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి తెలిపారు.

## అనారోగ్యంతో బుగులోని జాతర మాజీ చైర్మన్ మృతి

రేగొండ, డిసెంబర్ 28, ప్రభాతవార్త

మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన బుగులోని జాతర మాజీ చైర్మన్ మచ్చిక రాజ గౌడ్ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న రాజ గౌడ్‌ను కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ప్రయివేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య మంజు, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# విశ్వవిద్యాలయాలపై సమీక్ష చేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 28 ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని 13రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో నెలకొని ఉన్న పరిస్థితులపై సమీక్ష నిర్వహించాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డా.తిరునహరి శేషు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తిచశారు. లేఖ విడుదల చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి జీవంపోసి ఉద్యమ కేంద్రాలుగా నిలిచిన విశ్వవిద్యాలయాలు గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో నిస్తేజంగా మారిపోయినాయి కాబట్టి మళ్లీ గత వైభవాన్ని సంతరించుకునే విధంగా మీ



ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం విశ్వవిద్యాలయాల నిర్వహణకు కావాల్సిన బడ్జెట్ నిధులు బ్లాక్ గ్రాంట్ అభివృద్ధి నిదులు సరిపోయినంత కేటాయించలేదని, కేటాయించిన నిధులను కూడా పూర్తిగా విడుదల చేయలేదని, విశ్వవిద్యాలయాలలో బోధన బోధనేతర సిబ్బంది నియామకాలు చేపట్టలేదని, కాంట్రాక్టు పార్ట్‌టైం అద్యాపకుల సమస్యలు పరిష్కారం కాలేదని, నాన్‌టీచింగ్ డైలీవేజ్ లంసం క్యాజువల్ రిటైర్ ఉద్యోగుల సమస్యలు కూడా ప్రభుత్వం పరిష్కరించలేదని, విద్యార్థుల మెస్‌చార్జీలు పెంచలేదని, హాస్టల్ సౌకార్యలు మెరుగు పర్చ లేదని విశ్వవిద్యాలయాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ప్రజావేదిక మీకు విజ్ఞప్తి చేస్తుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సంజీవ్, డాక్టర్ నరేందర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**పర్వతగిరి, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 139 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ఎగురవేసి అనంతరం జాటోతు శ్రీనివాస్ మాట్లాడుతూ మండల ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు, అందరికి కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్య తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ అవతరించిందని, ఆనాటి నుంచి దేశ సమగ్రతను కాంగ్రెస్ కాపాడుతూ వచ్చిందన్నారు. మహాత్ముడు మరణించినా ఆయన స్ఫూర్తిని కాంగ్రెస్ కొనసాగిస్తోందని ఉక్కు మహిళా ఇందిరా గాంధీ పరిపాలనలో సమూల మార్పులు తీసుకొచ్చారని, దేశ సమగ్రతను కాపాడటంలో విదేశీ శక్తులను వ్యతిరేకంగా ఇందిరాగాంధీ కొట్లాడారని కొనియాడారు. నేతలను బలిగొన్న దేశ ప్రజల కోసం, దేశ అభ్యున్నతికి రాజీవ్‌గాంధీ ఎంతో కృషి చేశారన్నారు. ప్రపంచ దేశాల ముందు శక్తివంతమైన దేశంగా భారత్‌ను నిలబెట్టారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో పార్టీలకు అతీతంగా ప్రతి లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తామని అదేవిధంగా ఆరు గ్యారంటీలను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే నాగరాజుకి మండల కమిటీ తరుపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి బొట్ల మహేంద్ర, జిల్లా పార్టీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్‌రావు, సొసైటి డైరెక్టర్ గంగాధర్‌రావు,



మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సునీల్‌రావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్‌గౌడ్, బండి సతీష్‌గౌడ్, ముద్రకోల ప్రసాద్, ముఖ్య నాయకులు జూపల్లి మనోజ్‌రావు, నరెడ్ల సంతోష్, బోనగిరి దుర్గేష్, ముద్రకోల రమేష్, బొట్ల వెంకటేశ్వర్లు, బొట్ల వీరస్వామి, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను అందుతాయి

**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

**ప్రభాతవార్త- సుబేదారి:**

అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధిలోని 4వ పెద్దమ్మగడ్డ, 5వ డివిజన్ కొత్తూరు జెండా కమ్యూనిటీ హాళ్లలో గురువారం నిర్వహించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వార్డు సభలలో ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు



అందించిన సందేశాన్ని కాజీపేట మున్సిపల్ డిప్యూటి కమీషనర్ రవీందర్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు మహాలక్ష్మి, రైతుభరోసా చేయూత ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, రాజీవ్‌ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.5లక్షల నుండి రూ.10లక్షలకు పెంపు గురించి ఆరు గ్యారంటీలను అధికారంలోనికి వచ్చిన తరువాతా అమలు చేస్తామని హామి ఇచ్చామని పేర్కొన్నారు. ప్రజా ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. అజీజ్‌ఖాన్, వరంగల్ మహానగర పాలక సంస్థ కమీషనరళ్ రిజ్వాన్‌బాషాషేక్, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఎ. భారి, ఏసీపీ కిరణ్‌కుమార్, ఆర్డీవో ఎల్.రమేష్, తహసీల్దార్ విజయ్‌కుమార్, నోడల్ అధికారి మేన శ్రీను, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, తోట వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు సిబ్బందితో పాటు ఆయా డివిజన్ల ప్రజలు పాల్గొన్నారు.

# టిడిపికి పునర్వైభవం తీసుకొస్తాం

**- ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కూడా మాజీ చైర్మన్ గట్టు ప్రసాద్‌బాబు**

**పరకాల, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

ప్రజా సమస్యలపై పోరాడడం ద్వారా బాధ్యతాయితమైన, ప్రతిపక్షంగా పని చేయడం ద్వారా తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పునర్వైభవం తీసుకొస్తామని ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కూడా మాజీ చైర్మన్ గట్టు ప్రసాదబాబు అన్నారు. పరకాలలో ఏర్పాటు చేసిన పరకాల, భూపాలపల్లి నియోకవర్గాల విస్తృత స్థాయి సమావేశం నియోజకవర్గం ఇంచార్జి కందుకూరి నరేష్ భూపాలపల్లి ఇంచార్జి మొక్కిరాల జనార్ధన్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గట్టు ప్రసాద్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు, పరిపాలన తీరుపై కొంత సమయం ఇచ్చి స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇచ్చిన హామీలు అమలు, పరిపాలనతో ఏమైనా లోపం జరిగితే ప్రజల తరుపున నిలబడి బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా నిలబడాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీ పైన ఉందని పేర్కొన్నారు. సాగునీరు, కరెంటు లాంటి ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు జివిఎల్.శ్రీధర్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాగవెల్లి సురేష్, రాష్ట్ర



బీసీసెల్ నాయకులు ఎలుగు వెంకటేశ్వర్లు, పార్లమెంట్ నాయకులు కందుకూరు చంద్రమోహన్, పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్, వరంగల్ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మాచర్ల నగేష్, భూపాలపల్లి జిల్లా నాయకులు మేకల సుధాకర్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గంగాధర వీరాంజనేయులు, సాగంటి ప్రకాష్, మూర్తి, రేవూరి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

**- కేంద్రాలను స్వీకరించిన అధికారులు**

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**



అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం హనుమకొండ జిల్లాలో గురువారం ప్రారంభమైంది. జిల్లాలోని ఆయా మండలాల పరిధిలోని పలు గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ప్రజాపాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణకు సంబంధించిన కౌంటర్లను అధికారులు ఏర్పాటు చేశారు. రపజల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారులు స్వీకరించిన అనంతరం దరఖాస్తుదారులకు రసీదులను అందజేశారు. దరఖాస్తులను అందజేసినందుక వచ్చే మహిళలు, వృద్దులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా కౌంటర్లను సిద్దం చేశారు. దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చే ప్రజల కోసం కౌంటర్ల వద్ద టెంట్లు, కుర్చీలు, త్రాగునీటి సౌకర్యం తదితర వసతులను కల్పించారు. అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**-గ్రామ సభలను సందర్శించిన అదనపు కలెక్టర్..**

డిసెంబర్ 28వ తేది నుండి జనవరి 6 వరకు జరుగనున్న ప్రజా పాలన గ్రామ సభలు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జరుగనున్నాయి. ప్రజాపాలన కార్యక్రమం తొలి రోజు అయిన గురువారం హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా గ్రామసభలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. పరకాలలోని సిఎస్ఐ స్కూల్‌లో ప్రజాపాలన అభయహస్తం గార్యంటీ స్కీములను దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లను ఏర్పాటు చేయగా వాటిని గుర్తించ అక్కడ కల్పించిన వసతులను మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామిని అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల కోసం వచ్చే ప్రజలు దఖాస్తు చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు ఉండాలన్నారు. ప్రజల నుండి ఎన్ని దరఖాస్తులు వచ్చాయానే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కమలాపూర్ మండలంలోని గూనిపర్తిలోని గ్రామ సభను సందర్శించారు. అక్కడి వివరాలను స్థానిక అధికారులు అదనపు కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ రాధికగుప్తా విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. సందర్భంగా పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**హసన్ పర్తి ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలలో ప్రజాపాలన పేరుతో గురువారం హసన్ పర్తి మండలంలోని మడిపల్లి, పెంబర్తి, జయగిరి, తదితర గ్రామాలతో పాటు గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఒకటో డివిజన్ పలువేల్పుల, రెండవ డివిజన్ గుండ్ల సింగారాలలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు ప్రారంభించాడు. పలువెల్పుల, గుండ్ల సింగారం ప్రజాపాలన పత్రాలను ప్రజల నుంచి స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు పేదల పక్షపాతిఅని, పేదల అభివృద్ధికి అనునిత్యం ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ ఏనని అన్నారు. సంబంధిత అధికారులు ప్రజలకు ఓపికతో అన్ని విషయాలను వివరించి, వారికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు జరుగుతుందని, దీన్ని ఉపయోగించుకొని ప్రజలు వారి వారి అవసరాలను ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. సిద్దాపూర్, బైరాన్ పల్లి నాగారం, ముచ్చర్ల, సీతానాగారం, సుధన్ పల్లి గ్రామాలలో ప్రజాప్రతినిధులు, ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# బయ్యక్కపేటకు ప్రగతి వెలుగులు..!

**-గ్రామసభలో పలు అభివృద్ధి పనులు వెల్లడి -వీడీసీ కమిటీతో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహణ -గ్రామంలో నాలుగు సీసీ రోడ్లు మంజూరు, వారం లోగా పనులు పూర్తి చేయండి -మేడారంలో నూతన భవనం నిర్మాణంకు స్థలం పరిశీలన -ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీవో అంకిత్**



మేడారం, ప్రభాతవార్త :
అభివృద్ధిలో వెనుకబడిన మారుమూల ప్రాంతంలో గల ములుగు, భూపాలపల్లి రెండు జిల్లాల పరిధిలోని సరిహద్దు ప్రాంతంలో గల బయ్యక్కపేట గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధిలో వెనుకబడింది. గ్రామస్తులు, సర్పంచ్ గుర్రం రమా సమ్మిరెడ్డి పలు దఫాలుగా ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి అభివృద్ధి పనులు మంజూరు చేశారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం బయ్యక్కపేటను సందర్శించారు. ఆర్ అండ్ బీ శాఖ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఐటిడిఏ పీవోలతో కలిసి గ్రామంలో వార్డుల వారీగా రోడ్లను పరిశీలించారు. దశాబ్దాల కాలంగా రోడ్ల నిర్మాణంకు నోచుకోకపోవడంతో గ్రామస్తులు చాలా కాలం ఇబ్బందులు పడి ఉంటారని, గ్రామస్తులకు చెప్పారు. ఈ క్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ .. రోడ్ల అభివృద్ధికి గాను ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. అంతేకాకుండా నాలుగు రోడ్లు మంజూరైన క్రమంలో పనులు చేపట్టి వారంలోగా పూర్తి చేయాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ క్రమంలో విలేజ్ అభివృద్ధి కమిటీ సభ్యులతో విషయాలు వెల్లడించారు.ఏ విషయం ఉన్నా అధికారుల దృష్టికి తేవాలని, అప్పుడే నిధులు మంజూరు చేసేందుకు వీలు అవుతుందన్నారు. విలేజ్ డెవెలప్‌మెంట్ కమిటీ తెలిపిన విషయాలను తప్పకుండా కలెక్టర్ దృష్టికి తేవాలని, పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అంతేకాకుండా ఆర్ అండ్ బీ శాఖ అధికారులు పంచాయతీరాజ్ శాఖ అధికారులు వీళ్ళు కూడా ఏ విషయం ఉన్నా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. అనంతరం మేడారాన్ని సందర్శించి రెడ్డిగూడెం వైపున గల రోడ్లను పరిశీలించారు. సర్పంచ్ చిడెం బాబురావు అధ్యక్షతన వార్డుల్లోని రోడ్లను పరిశీలించారు. రెడ్డిగూడెం గ్రామంలో వార్డుల వారీగా గతంలో నిర్మించిన రోడ్లన్ని పాడైపోయినందున ఈ జాతరకు కొత్తగా రోడ్లు నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ, ఆర్ అండ్ బీ శాఖ అధికారులు ఈ విషయాన్ని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఐటిడిఏ పీవో అంకిత్, మేడారం కార్యదర్శి కొర్నిబెల్లి సతీష్‌కుమార్, పీఆర్‌డీఈ రవీందర్, ఏఈ భిక్షపతి, ఆర్ అండ్ బీ డీఈ రఘువీర్, ఏఈ ప్రమోద్‌కుమార్, తదితరులు ఉన్నారు.

# అందరూ విద్యుత్ వినియోగాన్ని వినియోగించుకోవాలి

**-దామెరవాయిలో ప్రజాపాలన సభలో వినతుల సమర్పణ**
**-గ్రామస్తులంతా ప్రభుత్వ పథకాలన్ని వినియోగించుకోవాలి**
**-ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తేవాలి**
**-తాడ్వాయి తహసిల్దార్ తోట రవీందర్**



మేడారం, ప్రభాతవార్త :
ప్రజలందరూ గృహాలకు వినియోగపడే విద్యుత్ వినియోగాన్ని వినియోగించుకోవాలని తాడ్వాయి తహసిల్దార్ తోట రవీందర్ సూచించారు. తాడ్వాయి మండలంలోని దామెరవాయి గ్రామంలో సర్పంచ్ నూశెట్టి సరిత రమేష్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. విద్యుత్ శాఖ అధికారులు సబ్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్, ఏఎల్ఎం హరీష్‌కుమార్, ప్రజలకు ఇచ్చిన ప్రభుత్వ హామీలో భాగంగా ప్రతి ఇంటికి 200ల యూనిట్లను వినియోగించుకోవాలని విద్యుత్ శాఖ ద్వారా తెలపడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని గ్రామసభలో తెలిపారు. అదేవిధంగా ఈ విషయాన్ని గ్రామంలోని ప్రజలందరూ వినియోగించుకున్నట్లుయితే బాగుంటుందన్నారు. అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని సూచించారు. తహసిల్దార్ తోట రవీందర్ మాటాడుతూ .. ప్రజా పాలనలో ప్రజలు సమర్పించిన వినతులు అన్ని పరిష్కరించబడతాయని అన్నారు. అంతేకాకుండా ప్రజల అవసరం నిమిత్తం కొత్త రేషన్‌కార్డుల జారీ, గృహలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇంటి పథకం కావాల్సిన క్రమంలో మోరె భిక్షపతి, ఐకేపీ సీసీ మంకిడి సుజాత, పంచాయతీ కార్యదర్శి గోగు సుగుణ, ఇటికార సమ్మయ్య, గ్రామస్తులు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

**-కలెక్టరేట్‌లో కసువుపై ముందుకి కదిలిన కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది**
**-చెత్తకు నిలయంగా మారుతున్న కలెక్టర్ కార్యాలయంలో పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించిన ఏవో ప్రసాద్**

ములుగు ప్రభాతవార్త, డిసెంబర్ 27:
పరిసరాల పరిశుభ్రతలో ప్రజలకి ఆదర్శంగా నిలవాల్సిన పలు ప్రభుత్వ శాఖలు తమ కార్యాలయాల పరిసరాలలో పరిశుభ్రత వాతావరణం కల్పించడంలో విఫలం అవుతున్నారన్న కథనంపై ముందుకు కదిలిన కలెక్టర్ కార్యాలయ సిబ్బంది. ప్రభుత్వం మారిన అధికారుల పనితీరు మారలేదన్న ప్రజలు ఆరోపణలపై సరిదిద్దుకునే ప్రయత్నంలో అధికారులు ముందుకు కదిలారు. కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలపై అధికారి యంత్రాంగం దృష్టి సారించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టింది. ప్రభుత్వ కార్యాలయాలలో తడి చెత్త, పొడి చెత్త వేయడానికి ప్లాస్టిక్ డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని పంచాయతీ అధికారులు, పరిసరాల పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని, పంచాయతీ అధికార యంత్రాంగం తన విధులు మరిచి నిద్ర పోకుండా స్వచ్ఛతకు పెద్దపీట వేయాలని ప్రజలు కోరుతున్నారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



వాజేడు ప్రభాతవార్త:
నేషనల్ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం అత్యంత ఘనంగా వాజేడు మండలంలో నిర్వహించారు. వాజేడు మండల అధ్యక్షులు దాట్ల సీతారామరాజు కాంగ్రెస్ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ బాబు మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలనబోయి ప్రజాపాలన ఈ ప్రజా పాలనను తెలంగాణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం తీసుకువచ్చి ప్రజలకు ఆరు గ్యారెంటీలు అమలు అయ్యే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు నడుపుతుందని ధీమా వ్యక్తం చేశారు. వాజేడు మండలంలోని ప్రజలు ఆరుగ్యారంటీల పథకాల కోసం తప్పనిసరిగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాజేడు సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథ రాజు, నాగారం సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, ఎస్టీ సెల్ నాయకులు అట్టం రాంబాబు, దుర్గారావు, ఎస్కే.ఖాజావలి, షాబీర్ పాషా, అనుముల సంజీవ, గుద్దేటి ఏసు, అరికెళ్ల రాంబాబు, కోకిల రాజు, రమేషన తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మేకల భాగ్యలక్ష్మీ కుటుంబానికి

**గంద్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ చేయూత**



ములుగు, డిసెంబర్ 28, ప్రభాతవార్త : ములుగు పట్టణ కేంద్రంలోని ప్రగతి కాలనీలో మేకల భాగ్యలక్ష్మి ఇటీవల మృతిచెందింది. విషయం తెలుసుకున్న ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఆదేశం మేరకు గంద్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ సభ్యులు మృతురాలి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు బియ్యం, కిరాణం సరుకులు అందజేశారు, ఈ కార్యక్రమంలో గంద్రకోట సుధీర్ సేవా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు


**దేశాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ మూలం**
**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూర్యనారాయణ**
**ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం.రాంరెడ్డి**



వెంకటాపూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :
ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా, మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టని, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన తెలిపారు. దేశంలోని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చరిత్ర తెలుసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి ఐలయ్య, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, రామంజపూర్ సర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డి, ఎంపీటీసీ జంగిలి శ్రీలత రవి, యూత్ అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేశ్, నాయకులు మూడు వీరేష్ నాయక్, జాకీర్, రాష్ట్ర, మండల, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాల్లు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

ఏటూర్‌నాగారం, డిసెంబర్ 28, ప్రభాతవార్త:
కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజల వద్దకే పాలన అని 6 గ్యారెంటీ పథకాలలో ఐదు పథకాల అమలుకు శ్రీకారం చుట్టారని అన్నారు. 139 సంవత్సరాల చరిత్రగలిగిన గొప్ప పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఖలీల్ ఖాన్, జిల్లా అసెంబ్లీ కో ఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆయూబ్‌ఖాన్, వావిలాల నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్నయల్లయ్య, ఎండి. అక్బర్, వెలగందుల మాధవ్, చిన్న ముత్తయ్య, మడుగూరి ప్రసాద్, తాజుద్దీన్, ఉప సర్పంచ్ కర్ల అరుణ, గీకురు భాగ్య, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

ప్రభాతవార్త- సుబేదారి:
హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం రోజు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఒక సుదర్ఘీ చరిత్ర కలిగిన పార్టీ, డిసెంబర్ 28 1885వ సంవత్సరంలో ఆవిర్భవించిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక పార్టీ కాంగ్రెస్‌పార్టీ అన్నారు. నాలుగున్న కోట్ల మంది తెలంగాణ ప్రజలు 60 ఏళ్ల ఆకాంక్షలను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. దేశ ప్రజలు ఉన్నంత కాలం కాంగ్రెస్ పార్టీ మనుగడ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దొమ్మాటి సాంబయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ హమ్మద్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్‌యాదవ్, సయ్యద్ విజయశ్రీ, రజాలి, పోతుల శ్రీమాన్, మాజీ కార్పొరేటర్లు నసీం జాహన్, టిపిసిసి కార్యదర్శి బిన్ని లక్ష్మణ్, టిపిసిసి ఓబీసీ డిపార్టుమెంట్ కార్యదర్శి పులి రాజు, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మీర్జా అజీఉల్లాబేగ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బొమ్మతి విక్రం, మైనార్టీ నాయకులు రహీముస్సీసాబేగం, ఏంవి రాజు, బంక సంపత్, నాయిని లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# నిష్పక్షపాతంగా జంతువధ శాలల వేలం

-బల్దియా అదనపు కమీషనర్ రషీద్
ప్రభాతవార్త-బాలసముద్రం:
నిష్పక్షపాతంగా జంతువధశాలల వేలం నిర్వహించినట్లు బల్దియా అదనపు కమీషనర్ రషీద్ తెలిపారు. నగర పరిధిలోని 3 జంతువధ శాలల నిర్వహణ కోసం బల్దియా ప్రధాన కారా ్యలయంలోని ముఖ్య ఆరోగ్యాధికారి చాంబర్‌లో గురువారం నిర్వహించిన బహిరంగవేలంలో అదనపు కమీషనర్ హాజరై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్దియా పరిధిలోని వరంగల్, హన్మకొండ, కాజీపేటలో గల జంతువధ శాలల నిర్వాహణకు బల్దియా తరుపున బహిరంగ వేల నిర్వాహణ కోసం పత్రికా ప్రకటన జారి చేయగా, వరంగల్ జంతు వధశాల కోసం నిర్వహించిన వేలంలో ఐదుగురు పాల్గొనగా రూ.7, 37,500 కు వాడిక నాగరాజు దక్కించుకున్నారు. హన్మకొండ జంతు వధశాల కోసం నిర్వహించిన వేలంలో ఇద్దరు పాల్గొనగా రూ.6,22,400లకు ఎండి షకీర్‌పాషా దక్కించుకోవడం జరిగిందని, ఖాజీపేట జంతు వధశాల కోసం నిర్వహించిన వేలంలో ఇద్దరు పాల్గొనగా రూ.2,11,100కు ఎండి సర్వర్ దక్కించుకోవడం జరిగిందని ఇట్టి వేలం గడువు 1 జనవరి 2024 నుండి డిసెంబర్ 31, 2024 వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్‌వో డా.రాజేష్, వెటర్నరి అధికారి డా.గోపాల్‌రావు, సూపరిండెంట్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ఆరోగ్య లక్ష్యాలు సాధించాలి

-డిప్యూటీ డిఎంహెచ్‌వో క్రాంతి కుమార్

ప్రభాతవార్త కన్నాయిగూడెం:
గురువారం కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ క్రాంతి కుమార్ తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్ని రికార్డులు, రిజిస్టర్‌లను పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో మాట్లాడుతూ.. ఆసుపత్రి సిబ్బంది ఆసుపత్రికి వచ్చే ప్రజలు కోవిడ్ నిబంధనలు పాటించాలని అన్నారు. అలాగే జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై వాటి లక్ష్యాలను సాధించే దిశగా ఆరోగ్య కేంద్రం సిబ్బంది పనిచేయాలని అన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ఆసుపత్రి సిబ్బందికి మండల ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అభినవ్, స్టాఫ్ నర్స్ మంజుల పుష్ప, హెల్త్ సూపర్వైజర్ ఖలీల్, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల ఆశలు నెరవేరేనా..?

-ప్రజాపాలన పత్రాన్ని సమర్పించిన ఉద్యమకారుడు

హసన్ పర్తి ప్రభాతవార్త:
తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంతోమంది విద్యార్థులు, తెలంగాణ వాదులు తమ ప్రాణాలకు సైతం తెగించి రాష్ట్రమే సాధనగా పోరాడిన సందర్భంలో అనేకమంది తెలంగాణ బిడ్డలపైన అక్రమ కేసులు బనాయించి సంవత్సరాలకు ఉండి కోర్టు చుట్టూ తిప్పినప్పటికీ గత ప్రభుత్వం వారిని పట్టించుకున్న దాఖలాలు లేవు. ఎంతో ఆశతో ఉద్యమపార్టీని కాదని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన తెలంగాణ ప్రజలు, ఉద్యమకారుల కోరికలు నెరవేరుతాయని గంపెడు ఆశతో ఉన్నారు. వారి ఆశలను బలపరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఆరు గ్యారెంటీల స్కీంలో నాలుగవ స్కీముగా ఉద్యమకారులను గుర్తించినందుకు వారు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అదే క్రమంలో నేటి నుంచి ప్రజా పాలన పత్రంలో ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని కేటాయిస్తూ ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ హసన్ పర్తి 66వ డివిజన్‌కు చెందిన కాలే యాదగిరి ప్రజా పాలన పత్రాన్ని అధికారులకు అందజేశాడు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు రోజులపాటు వరంగల్ సెంట్రల్ జైల్‌లో ఉన్న యాదగిరి కేసు నిమిత్తం సుమారు సంవత్సరం పాటు కోర్టు చుట్టూ తిరిగి ఎంతో మనోవేదనకు గురైనట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఉద్యమకారుల హామీని తూచా తప్పకుండా త్వరగా నెరవేర్చినట్లయితే 10 ఏళ్ల పద్ద ఆవేదన తీరుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది ఉద్యమకారులు కుటుంబాలకు దూరమై జైలు జీవితం గడిపి మానసికంగా, ఆర్థికంగా నష్టపోయారని ఆయన ప్రభుత్వానికి విన్నవించారు.



# ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ పారదర్శకంగా జరగాలి

-అదనపు కలెక్టర్ బి.వేణుగోపాల్

ప్రభాతవార్త కన్నాయిగూడెం:
గురువారం కన్నాయిగూడెం మండలంలోని కంతనపల్లి, చింతగూడెం, గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని కన్నాయిగూడెం జెడ్పిటీసీ కరం చందు గాంధీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. రెండు గ్రామాల్లోని ప్రజలు దరఖాస్తులను అధికారులకు ఇచ్చారు. మండలంలో గ్రామపంచాయతీలో ములుగు జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.వేణుగోపాల్ చింతగూడెం, కంతనపల్లి గ్రామపంచాయతీలోని ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు. గ్రామాల్లోని ప్రజలకు అధికారులు అందుబాటులో ఉంటూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఫణి చంద్ర, ఎమ్మార్వో సలీం, డిప్యూటీ తహసిల్దార్ సర్వర్, చింతగూడెం సర్పంచ్ దుర్గం నారాయణ, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# వీరభద్రుని టెండర్ల ఆదాయం రూ.36 లక్షలు



భీమదేవరపల్లి ప్రభాతవార్త:
తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీరభద్రుని దేవస్థాన టెండర్ల ద్వారా రూ.36 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. గురువారం కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు వేలంపాట రూ.ఎనిమిది లక్షల పదివేలకు కొత్తకొండ గ్రామానికి చెందిన చెంగల కొమురయ్య అమ్ముకునే హక్కును దక్కించుకున్నారు. ఈ సంవత్సరం సంక్రాంతి పర్వదినాన జరిగే కొత్త కొండ జాతర వేలం పాటల్లో కొబ్బరికాయలు అమ్ముకునే హక్కుతో పాటు గుమ్మడికాయల కూర మీసాల వేలంపాటలో ఆదాయం ఏడు లక్షల ఇరవై వేలకు లభ్ది, పుల్లి హోర అమ్ముకునే టెండర్ల ద్వారా ఆదాయం 17 లక్షల 40 వేల ఐదు వందలు కొబ్బరి ముక్కల సేకరణ టెండర్ల ద్వారా ఆదాయం రూ.పదివేలు, పార్కింగ్‌కు టెండర్ల ద్వారా ఆదాయం రూ.40వేలు, తలనీలాల సేకరణ టెండర్ల ఆదాయం రూ.15వేలు, బియ్యము, బట్టల, చీరల సేకరణ ద్వారా ఆదాయం రూ.16,700, పుట్నాలు, పేలాలు అమ్ముకునే టెండర్ల ద్వారా ఆదాయం రూ.15,200 మొత్తం టెండర్ల ద్వారా 36 లక్షల ఆదాయం లభించిందని ఆలయ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ వరంగల్ డివిజన్స్ సంజీవరెడ్డి సిబ్బంది, సంజీవరావు, రామకృష్ణ శ్రీధర్, బిక్షపతి రాజు, అర్చకులు తదితరులు వేలంపాట దారులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవం

భీమదేవరపల్లి ప్రభాతవార్త:
మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్‌లో 139 కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సం కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. గురువారం కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుల చిత్రపటానికి పూలమాలవేసి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి, అనంతరం వారు మాట్లాడుతూ.. భారత స్వతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర వహించిందని, దేశం కోసం నెహ్రూ కుటుంబ సభ్యులను ఇందిరా రాజీవ్ గాంధీలు ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, మాజీ మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు ఊస కోయిల ప్రకాష్, మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, తాళ్లపల్లి సదానందం, దబ్బా శంకర్‌పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్‌పార్టీ జెండావిష్కరణ

కేసముద్రం, డిసెంబర్ 28, ప్రభాతవార్త
కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కేసముద్రంలో కాంగ్రెస్ జెండావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ కమిటి సభ్యుడు భైరు వెంకన్న జెండావిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ చిట్ల రవి, ఉపాధ్యక్షుడు కత్తెరశాల శ్రీనివాస్‌లతో పాటు రాంబాబు, సంపత్, సురేందర్, శ్రీను, వెంకన్న, మల్లేష్, రమేష్, లక్ష్మణ్, శ్రావణ్, సూరయ్య, వెంకన్న, రాజు, అశోక్, ధర్మయ్య, సోమయ్య, మురళి, కిషన్, సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబానికి సాయం

గూడూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త
గూడూరులోని శివాలయం ప్రాంతంలో నివాసముండే పాండవుల ఉప్పలయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను తన చిన్ననాటి స్నేహితులు పరామర్శించారు. ఉప్పలయ్య దశదిన కర్మల కార్యక్రమం సందర్భంగా గూడూరు హైస్కూల్‌లో అతనితో పాటు విద్యనభ్యసించిన 1994-95 ఎస్ఎస్‌సి బ్యాచ్ స్నేహితులు రూ.20 వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, శ్రీకాంత్, ముత్యం శ్రీనివాస్, చంద్రమౌళి, స్వామి, రత్నం, శ్రీరాములు, వెంకన్న పాల్గొన్నారు.



# అర్హులందరికి ఆరు గ్యారెంటి పథకాలు



మొగుళ్ళపల్లి,డిసెంబర్28,ప్రభాతవార్త : అర్హులందరికి ఆరు గ్యారెంటి పథకాలు అంద జేయడం జరుగుతుందని భూపాలపల్లి శాసన సభ్యుడు గండ్ర సత్యనారయణ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ,, పేదలు సంతోషంగా ఉండేందుకు ఆరు గ్యారెంటి పథకాలను అందించేందుకు ప్రజా పాలన కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారు. ప్రజలకు అవసర మైన దరఖాస్తు ఫారం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలియ జేశారు. సబ్బండ వర్గాలకు సంక్షేమ సర్కార్ అండగా ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సునీత, తహసిల్దార్ సునీత, ఎంపీడివో కృష్ణవేణి, స్దానిక సర్పంచ్ మోటె దర్మారావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కుమార స్వామి, నాయకులు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, తక్కళ్ళపల్లి రాజు, ఎంపిటిసి దండే వెంకటేశ్వర రెడ్డి, మాజీ పిఏసిఎస్ చైర్మన్లు నరహరి బక్కిరెడ్డి, పోలినేని లింగ రావు, మహ్మద్ రఫీ, క్యాతరాజ్ రమేష్, నడిగోటి రాము, పిఏసిఎస్ డైరెక్టర్ గుండారపు తిరుపతి, వివిద శాఖల అదికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

పరకాల, డిసెంబర్ 28, ప్రభాతవార్త



ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం దామెర మండలం తక్కెళ్లపాడు గ్రామంలో ప్రజాపాలన ప్రారంభోత్సవ వేడుకలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని నిస్సహాయులకు సహాయం చేయడం ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించాలనే సంకల్పంతో ప్రజాపాలన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీల అమలుకు చివరి వరుసలో ఉన్న పేదవారికి కూడా సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రజాపాలన కార్యక్రమానికి రాష్ట్రంలోని కాంగ్రెస్‌ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని నిస్సహాయులకు సహాయం చేయడం స్వయంగా ప్రభుత్వమే అధికారులను గ్రామానికి పంపి ఇంటికి వచ్చి అర్హులైన పేదవారిని గుర్తించేందుకు సమాచారం తీసుకోవడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరు తమ పూర్తి సమాచారం ఇచ్చి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజాపాలన గ్రామ సభల ద్వారా మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత పథకాలను లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియ అని కేవలం 8 రోజుల ప్రక్రియ కాదని ప్రారంభం మాత్రమేనని రాష్ట్ర ప్రభుత్వం నిబద్దత చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంపై ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజలలో అపోహలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని వందకు వంద శాతం అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించి తీరుతామని ప్రజలు కూడా ఎటువంటి అపోహలకు గురికావద్దని అధికారులు కూడా స్పష్టమైన క్లారిటీ ఇవ్వాలని ఆయన కోరారు. తెలంగాణ ఏర్పడిన సందర్బంలో 75 వేల కోట్ల అప్పు, 16వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆరు లక్షల 70వేల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారని, వాస్తవ ఆర్థిక పరిస్థితిని ప్రజలకు చెప్పడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం శ్వేత పత్రాన్ని ప్రజల ముందు పెట్టిందని అన్నారు. ఇతర ప్రజా అవసరాలను తీర్చేందుకు అంచలంచలుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తమ పూర్తి సమాచారాన్ని అధికారులకు అందించి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఆయా శాఖల అధికారులు అంగన్వాడీ సిబ్బంది ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ సందర్బంగా నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి విచ్చేసి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం కొత్త భారతదేశ వారికి నాంది అని అన్నారు. పరాయి ఈ దేశ ప్రజల కోసం పుట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

**నల్లబెల్లిలో....**

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం నల్లబెల్లి మండలంలోని పార్టీ కార్యాలయం ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరు పతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్క రించి మిఠాయిల పంపిణీ కార్య క్రమం చేపట్టారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధ వరెడ్డి ఆదేశానుసారం, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖార్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షులు కొమురారెడ్డి, చరణ్ సింగ్, పార్టీ కార్యదర్శి జెట్టి రాం మూర్తి, పిఏసి ఎస్ డైరెక్టర్ బత్తిని మహేష్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

నెక్కొండ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ సెంటర్లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నర్సంపేట



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశా నుసారం నెక్కొండ పట్ట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నర్సంపేట టిపిసిసి సభ్యులు దొన్నకల్ నియోజకవర్గ ఇంచార్జి కొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్‌లు ఇందిరాగాంధీ విగ్రహానికి పూల మాల వేసి అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్క రించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రావుల హరీష్‌రెడ్డి, బండి శివకుమార్, కుసుమ చెన్న కేశవులు, ఈదునూరి సాయికృష్ణ, గడుదాసు వేణు గోపాల్, బానోతు శంకర్ పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

మహబూబాబాద్,డిసెంబర్28,ప్రభాతవార్త

భారత జాతీయ కాంగ్రెస్‌పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా డిసిసి కార్యాలయంలో అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మురళినాయక్‌లు కాంగ్రెస్ జెండా ఆవిష్కరంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ బడుగుబలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలు అభివృద్ధి సాధ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయ కత్వంలో రాబోయే రోజుల్లో పార్టీ లకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు. ఈ పదేళ్లలో రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియా మకాలు ఎలాంటివి జరుగలేదని విమర్శించారు. ప్రజల చేత ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ప్రజలకు



సూపరి పాలన అందిస్తామని ఒప్పించి తెచ్చుకున్న తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగు లోతు వెంకట్‌నాయక్, మాజీ వార్డు కౌన్సిలర్ చెలమల నారాయణ, బెల్లంకొండ శ్రీనివాస్, లింగాల వీరభద్రం, సురేష్, వెంకటేశ్వర్లు, అజ్జు నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఎన్నికల్లో ఏఐటియుసికి గుర్తింపు హోదా

మొదటి పేజి తరువాయి:

సింగరేణిలో ఏడవ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో బుధవారం జరిగిన హోరాహోరి పోరులో గుర్తింపు సంఘంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గెలుపొందింది. కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో రహస్య బ్యాలెట్ పద్దతిలో ఈ ఎన్నికలు జరగగా, సింగరేణిలోని 11 డివిజన్ల పరిధిలో 39805 మంది ఓటర్లు ఉండగా బుధవారం జరిగిన ఎన్నికల్లో సింగరేణి వ్యాప్తంగా 37451 మంది కార్మికులు ఇందులో ఏఐటియుసి 16177, ఐఎన్‌టియుసి 14178, సీఐటియు 3710, టీబీజీకేఎస్ 1298, హెచ్ఎంఎస్ 947, బిఎంఎస్ 917 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 11 ఏరియాల్లో ఆరు చోట్ల ఐఎన్‌టియుసి, ఐదు చోట్ల ఏఐటియుసి ప్రాతినిద్య హోదాను దక్కించు కున్నాయి. గతంలో గుర్తింపు సంఘంగా కొనసాగిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎటువంటి పోటిని ఇవ్వలేదు. ఏఐటియుసి బెల్లంపల్లి, మందమర్రి, రామగుండం 1, 2, శ్రీరాంపూర్ ఏరియాలలో, ఐఎన్‌టియుసి రామగుండం 3, కార్పోరేట్, మణుగూరు, ఇల్లందు, కొత్తగూడెం, భూపాలపల్లి ఏరియాలలో ప్రాతినిద్య సంఘంగా నిలిచాయి.

# పట్టణంలో ప్రజాపాలన కార్యక్రమం

భూపాలపల్లి, డిసెంబర్28, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన



కార్యక్రమంను భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు హాజరు కాగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, రెవిన్యూ డివిజనల్ అధికారి రమాదేవి, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, చల్లా రేణుక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా పాలనలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు.

# ప్రజాపాలనలో దరఖాస్తుల వెల్లువ

**-5గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించిన అధికారులు**

మహాముత్తారం, డిసెంబర్ 28, ప్రభాతవార్త



మహాముత్తారం మండల పరిధిలోని 5గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమంను ప్రారంభించి 5గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని మహాముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు తెలిపారు. వజినేపల్లిలో జెడ్పీటీసీ లింగమల్ల శారద-దుర్గయ్య, తాసీల్దార్ డి.శ్రీనివాస్, రెడ్డిపల్లిలో యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, మహాబూబ్‌పల్లిలో యంపిఓ యం.శ్రీనివాస్ రావు, సింగంపల్లిలో పంచాయతీ రాజ్ ఏఈ యం.రమేష్ బాబు, ప్రేమ్‌నగర్‌లో వ్యవసాయాధికారి కల్వల సతీష్‌లు ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఏఓ సతీష్, స్పెషల్ ఆఫీసర్ బాలాజీ, సర్పంచ్ జాటోత్ రమ్య-వంశీరాజ్, ఎంపిటీసీ తోలెం వెంకటేష్, నాయకులు వేల్పుల తిరుపతి, స్థానిక సర్పం చ్‌లు, యంపిటీసీలు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ ప్రత్యేక అధి కారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఇతర శాఖల అది కారులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మొదలైన ప్రజాపాలన

**నడికూడ,ప్రభాతవార్త:**

నడికూడ మండలంలోని గ్రామాల్లో ప్రజా పాలన మొదలైంది.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలు అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభి ంచడం జరిగింది.గ్రామాలలో అధికారులు గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వ పథకాల కోసం ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.నడికూడ మండ లంలో గురువారం తహశీల్దార్ నాగరాజు, ఎంపిడివో రాజేంద్రప్రసాద్‌లు మండలంలోని నర్స క్క పల్లి, కౌకొండ, నార్లాపూర్, సర్వాపూర్ గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ధరఖాస్తులు స్వీకరణ ప్రారంభించారు.నర్సక్కపల్లి గ్రామం నుండి 55 ధరఖాస్తులు,నార్లాపూర్ గ్రామం నుండి 123 దరఖాస్తులు,కౌకొండ గ్రామం నుండి 132,సర్వాపూర్ గ్రామం నుండి 18 నాలుగు గ్రామాల నుండి మొత్తం 328



ధరఖాస్తులు గురువారం వచ్చినట్లుగా అధికారులు తెలిపారు.గ్రామాలలో జనవరి 6వ తేదీ వరకు లబ్ధిదారులు ధరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు.గ్రామాలలో మండలం లోని అధికారులు,పంచాయతీ కార్యదర్శులు అబ్ది దారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. అదేవిదంగా రామక్రిష్టా పూర్, ధర్మారం, చౌటుపర్తి,ముస్త్యాలపల్లి గ్రామా లలో శుక్రవారం నుండి,రాయపర్తి,నడికూడ గ్రామాలలో శనివారం నుండి,చర్లపల్లి,వరికోల్ గ్రామాలలో మంగళవారం నుండి, కంటాత్మకూర్, పులిగిల్ల గ్రామాలలో బుద వారం నుండి జనవరి 6వ తేదీ వరకు ధర ఖాస్తులు తీసుకోనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్‌లు, మండల ప్రజాప్రతి నిదులు, అధి కారులు, కాంగ్రేస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పథకాల అమలుకు ప్రజాపాలనతో శ్రీకారం : ఎమ్మెల్యే

**తొర్రూరు,డిసెంబర్ 28,ప్రభాతవార్త**

అభయహస్తం 6 గ్యారంటీలతో ప్రగతి పథం సకల జనహితం కానుందని,అర్హులైన పేదవారికి ఆర్థిక చేయూతకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆరు ద్యారంటీలను పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి శాసనసభ సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు.గురువారం ఉదయం పాలకుర్తి నియోజకవర్గం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని పత్తేపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముఖ్యమంత్రి సందేశాన్ని తెలియజేస్తూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.మనది ప్రజా ప్రభుత్వమని,అసలైన అర్హులకు 6 గ్యారంటీలను ఖచ్చితంగా వర్తింప చేస్తామన్నారు.డిసెంబర్ 28వ తేది నుండి 2024 జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలనతో అభయ హస్తం గ్యారంటీలకు దరఖాస్తుల స్వీకరణ ప్రతి గ్రామంలో,వార్డుల్లో నిర్వహించ బడుతం దన్నారు.మహాలక్ష్మి,గృహజ్యోతి,రైతు భరోసా,చేయూత,ఇందిరమ్మ ఇండ్లు,అభయ హస్తం లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు ఒకటే దరఖాస్తులో అన్ని నింపాల్సి ఉంటుందని, అవసరమగు జిరాక్స్ కాపీలను వెంట జత చేయాలని,అధికారులకు మధ్య దళారులకు ఎవరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని,దరఖాస్తును కూడా ప్రభుత్వమే అందిస్తుందని,ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ పథకాలకు ఎవ్వరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని,మిమ్మల్ని అడిగితే,ఇబ్బందులకు గురి చేస్తే నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు.ప్రభుత్వం ఏర్పడిన 20 రోజులలోనే 2 పథకాలను విజయవంతంగా అమలు చేసుకుంటున్నామని,మిగతా పథకాలను 100 రోజుల్లో అమలు చేస్తామని పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా దుర్వినియగం కాకుండా అధికారులు బాధ్యతా



యుతంగా తమ కర్తవ్యాలను నిర్వర్తించాలని కోరారు.లబ్ధిదారుల దరఖా స్తులను పూర్తిస్థాయిలో పరిశీలించాలని అర్హులైన పేదలకు 6 గ్యారంటీలను వర్తింప చేయాలని,పెండింగ్లో ఉన్న పనులను అన్నిటిని సకాలంలో పూర్తి చేస్తామన్నారు.6 గ్యారంటీల సంక్షేమ ప్రభుత్వం పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.అనంతరం కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు,చెక్కులను అందజేసి,ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దరఖాస్తుదారుల నుండి ఫారాలను స్వయంగా స్వీకరించారు.పాఠశాల తరగతి గదిలోకి వెళ్లి చిన్నారులతో కాసేపు ముచ్చటించి రోజు క్రమం తప్పకుండా బడికి రావాలని మంచిగా విద్యాభ్యాసన చేయాలని వారితో సమానంగా బెంచ్ పై కూర్చున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచి సోమలక్ష్మి,ఎంపీపీ చిన్న అంజయ్య,జడ్పిటిసి శ్రీనివాస్,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు షేక్ అంకుష్,డి సి ఓ ఖుర్షిద్,ఎంపీడీవో కుమార్,డి.ఈ మధుసూదన్,మెడికల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు,అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసమే ప్రజా పాలన

**ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**దరఖాస్తుల స్వీకరణ, సమర్పణలపై ఎలాంటి అపోహలు నమ్మవద్దు**

**కుటుంబం నుంచి 6 గ్యారంటీలకు ఒకే దరఖాస్తు ఫారం**

**బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్**

ప్రజల కోసమే ఈ ప్రజా పాలన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా ప్రారంభించిందని, అర్హులైన ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రజలను కోరారు. గురువారం ప్రజా పాలన కార్యక్రమ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని నగర పరిధి 11వ డివిజన్‌లోని కార్పోరేషన్ ఇండోర్ స్టేడియంలో కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ, ప్రక్రియను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం ఈనెల 28నుంచి జనవరి 6 వరకు కొనసాగుతుందని, డిసెంబర్ 31, జనవరి 1 సెలవు రోజులు మినహా) ఇందు కోసం బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్లలో సూచించిన వివిధ ప్రాంతాల్లో కౌంటర్లను ఏర్పాటు చేసిన



దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, ఒకే కుటుంబానికి సంబంధించి కామన్ దరఖాస్తు అందజేయాల్సి ఉంటుందని, దరఖాస్తు అందజేసే క్రమంలో యాజమాని ఆధార్ కార్డు, రేషన్ కార్డు నకలు పత్రాలు జత చేయాలని, రేషన్ కార్డు లేని వారు ఆధార్ జిరాక్స్ పత్రం ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం అందజేసిన దరఖాస్తు ద్వారా కాకుండా జిరాక్స్ తీసుకున్న స్వీకరణ కేంద్రాల్లో మహిళలు, పిడబ్ల్యుడి వృద్దులకు ప్రత్యేక కౌంటర్లతో పాటు సాధారణ దరఖాస్తు స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేశామని, గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 డివిజన్లలో ఏ కేంద్రంలోనైనా దరఖాస్తులను అందజేయవచ్చని తెలిపారు. ప్రతి 4నెలలకు ఒకసారి ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు ఎవరూ అధైర్య పడవద్దని, దరఖాస్తుల సమర్పణపై ఎలాంటి ఆందోళనలు అవసరం లేదని, ప్రభుత్వం ఆదేశాల ప్రకారం గడపగడపకు వెళ్లి దరఖాస్తు ఫారంల అందజేత, స్వీకరణ ప్రక్రియ ఉండదని, ఆయా డివిజన్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించి, రశీదు పొందాలని సూచించారు. డివిజన్లలో ఏర్పాటు చేసిన నిర్దేశిత అన్ని కేంద్రాల్లో జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. బ్లాక్ అండ్ వైట్‌లో తీసిన జిరాక్స్ ఫారం ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, వదంతులు నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దని , అందజేసే ప్రతి దరఖాస్తును స్వీకరించడం జరుగు తుందని అన్నారు. దరఖాస్తు దారుల నుంచి జిరాక్స్ కేంద్రాల యాజ మాన్యాలు పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకో వడమే కాకుండా కేసులు నమోదు చేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, సురేందర్, బల్దియా డిఇ రవికుమార్, ఏఈ రాగి శ్రీకాంత్, సీఓ రజిత సిబ్బంది సూర్యనారాయణ, సునీత, కోటితో పాటు ఆర్‌పిలు, ఆశాలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ వార్త

# నిష్పక్షపాతంగా జంతువధ శాలల బహిరంగ వేలం

**బల్దియా అదనపు కమిషనర్ రషీద్**

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్**




గ్రేటర్ వరంగల్ మహా నగ రంలో నిష్పక్ష పాతంగా జంతు వధ శాలల వేలం నిర్వహించి నట్టు బల్దియా అదనపు కమిష నర్ రషీద్ తెలి పారు. నగర పరిధిలోని 3 జంతు వధశాలల నిర్వహణ కోసం బల్దియా ప్రధాన కార్యాల యంలోని ముఖ్య ఆరోగ్యాధికారి చాంబర్‌లో గురువారం నిర్వహించిన బహిరంగ వేలంలో అదనపు కమిషనర్ హాజరై పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలినదయా పరిధిలోని వరంగల్, హన్మ కొండ, కాజీపేటలో గల జంతువధ శాలల నిర్వహణకు బల్దియా తరుపున బహిరంగ వేలం నిర్వహణ కోసం పత్రికా ప్రకటన జారీ చేయగా వరంగల్ జంతువధశాల కోసం నిర్వహించిన వేలంలో ఐదుగురు పాల్గొనగా రూ.7లక్షల 37 వేల 500లకు వాడిక నాగరాజు దక్కించుకోవడం జరి గిందని, హన్మకొండ జంతువధశాల కోసం నిర్వహించిన వేలంలో ఇద్దరు పాల్గొనగా రూ.6 లక్షల 22 వేల 400లకు ఎండి.ఫకీర్ పాషా దక్కించు కోవడం జరిగిందని, ఖాజీపేట జంతువధ శాల కోసం నిర్వహించిన వేలంలో ఇద్దరు పాల్గొనగా రూ.2 లక్షల11 వేల 100 లకు ఎండి.సర్వర్ దక్కించు కోవడం జరిగిందని, ఈ వేలం గడువు 2024 జనవరి 1 నుంచి 31 డిసెంబర్ 2024 వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా.రాజేష్, వెటర్నరీ అధికారి డా.గోపాలరావు, సూపరి టెండెంట్ దేవేందర్ తది తరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌పార్టీ నుండి సస్పెన్షన్

**గూడూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ముగ్గురిని వారి అనుచరులను బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి ప్రకటించారు. గూడూరులో గురువారం నిర్వ హించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసు కున్నట్లు తెలిపారు. మండలం లోని పాటిమీదితండా ఉపసర్పంచ్ గును గుల దామోదర్‌రెడ్డి, గూడూరుకు చెందిన పెసరి శివ, నూకల శ్రీని వాస్‌లు బిఆర్ఎస్‌పార్టీలో కొనసాగుతూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడు తున్నట్లు సమాచారం ఉన్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలి పారు. ఇక నుండి వీరికి బిఆర్ఎస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని వెంకటకృష్ణారెడ్డి తెలిపారు.

# జనగామ వార్త



# జిల్లా వ్యాప్తంగా ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*జనగామ టౌన్, డిసెంబరు 28 (ప్రభాతవార్త) :* జనగామ జిల్లాలోని అన్ని మండలకేంద్రాలలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం ఆయా మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. జనగామ జిల్లాకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీలను కాంగ్రెస్‌పార్టీ అమలు పరిచే దిశగా ఐదు గ్యారంటీ పథకాలకు ప్రతీ ఒక్క కుటుంబం ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, వంగాల మల్లారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**– రఘునాథపల్లిలో..:**

మండలకేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్‌పార్టీ 139వ ఆవిర్భావం సందర్భంగా గురువారం మండలపార్టీ అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్‌చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మీ, ఎంపీటీసీలు పేర్ని ఉషరవి, అల్లిబిల్లి



కృష్ణ, గుగులోతు కొమురెల్లి, సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, గాదె మహేందర్‌రెడ్డి, కంసాని మధుసూదన్‌రెడ్డి, నీలం యువరాజ్, జీడికంటి రాజ్‌కుమార్, మేడిపల్లి వెంకటేశ్, కదారి రవి, కదారి చిన్ననాగేష్, రంగురాజు, శాగ శ్రీనివాస్, కాదునూరి యాదగిరి, గాలయ్య, మహ్మద్ యాకూబ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**– లింగాలఘనపురంలో..:**

కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవంసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పిలుపుమేరకు సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య, గ్రామశాఖ అధ్యక్షులు గైని ప్రవీణ్ ఆధ్వర్యంలో నేలపోగుల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసరపంచ్ ఆవుల ఎల్లమ్మ, వార్డుసభ్యులు గుగ్గిళ్ల యాకలక్ష్మీ, అబ్బసాయిలు, ఓబీసీసెల్ సభ్యులు జోగు రాజు, అశోక్, సీనియర్ నాయకులు కొమురయ్య, ఐలయ్య, సత్తయ్య, భాస్కర్, దావీదు, నర్సయ్య, రామచంద్రయ్య, శ్రీనివాస్, యాదయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**–పాలకుర్తిలో..:**

పాలకుర్తి మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీసెల్ అధ్యక్షులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, యూత్‌నాయకులు పాల్గొన్నారు.

**– కొడకండ్లలో..:**

మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాజేష్‌నాయక్, అందెశ్రీవర్ష, యూత్‌కాంగ్రెస్‌నాయకులు, మండల ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులు, ఆయా గ్రామపార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న కొమ్మూరి

*జనగామ రూరల్, డిసెంబరు 28 (ప్రభాతవార్త) :*



ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం జనగామ మండలం పెంబర్తిలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమానికి జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరై పరిశీలించారు. ఈసందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఎన్నికల తరువాత అధికారంలోకి రాగానే తూ.చ. తప్పకుండా అమలుచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకాలను ప్రవేశపెట్టి అధికారంలోకి రాగానే వందరోజులలోపు సమయం ఉన్నా కూడా ముందుగానే అన్ని పథకాలను అమలు చేసిందని, అర్హులైన వారందరికి ఈ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణలో కేసీఆర్ నియంత పాలన, గడీల పాలన పోయి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపాలన వచ్చిందన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తులకు శ్రీకారం

*రఘునాథపల్లి, డిసెంబరు 28 (ప్రభాతవార్త) :* ఇటీవల జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధినేత సోనియా తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాలపై హామీ ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా గురువారం ప్రజాపాలన కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా మండలంలోని రఘునాథపల్లి, కంచనపల్లి, నిడిగొండ గ్రామాలలో గ్రామపంచాయతీల వద్ద అధికారులు, ప్రజలు తమ దరఖాస్తులు ఇచ్చేందుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కౌంటర్లు ఏర్పాటు చేశారు. మండలకేంద్రంలోని కమ్యూనిటి హాల్ వద్ద ఉదయం 8గంటలకు ప్రజాపాలన కార్యక్రమన్ని ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రభుత్వం చేపట్టిన ఆరుగ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఆయా గ్రామాల్లోని ప్రజలు ఉదయం నుంచి పోటెత్తారు. మండలకేంద్రంలోని కమ్యునిటిహాల్‌వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన ఏర్పాట్లపై స్టేషన్‌ఘనపూర్ ఆర్డీవో వాసం రామ్మూర్తి తనిఖీ చేశారు. ప్రజాపాలన కార్యక్రమంపట్ల ప్రజల నుంచి విశేష స్పందన లభించగా రఘునాథపల్లిలో 322దరఖాస్తులు రాగా, కంచనపల్లిలో 352, నిడిగొండలో 212మంది దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. రేషన్‌కార్డులేని జనరల్ దరఖాస్తులు రఘునాథపల్లిలో–7, కంచనపల్లిలో–26, నిడిగొండలో–30 వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్, తహసీల్దార్ యుగంధర్, ఎంపీడీవో మహ్మద్ హాషీం, ఎంపీవో వెంకటేశ్వర్లు, స్పెషల్ నోడల్ ఆఫీసర్ రాజేందర్‌రెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ కాకి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ ఎస్‌ఓ ప్రవంతి, విద్యుత్ ఏఈ రాహుల్, ఏపీఎం సారయ్య, పీహెచ్‌సీ వైద్యాధికారి డా.కమలహాసన్, ఆర్ఐ బలరాం, ఈజీఎస్ ఈసీ శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

**- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

*కొడకండ్ల, డిసెంబరు 28 (ప్రభాతవార్త) :*



మండలంలోని నరసింగాపురం గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, మండల లెవల్ ఆఫీసర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డుసభ్యులు అందరు కలిసికట్టుగా విజయవంతం చేయాలని అన్నారు. గ్రామపంచాయతీలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలు అమలుకోసం దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దండెపల్లి శ్రీలత, సోమయ్యగౌడ్, సంబంధిత శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**- పాలకుర్తిలో..:** పాలకుర్తి మండలం గోపాలపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్‌పార్టీ లక్ష్యం

**- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి**

*దేవరుప్పుల, డిసెంబరు 28 (ప్రభాతవార్త) :* దేవరుప్పుల మండలంలోని ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం చిప్పరాళ్ల బండతండాలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సోనియాగాంధీ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో రెండు ఇప్పటికే నెరవేర్చిందని, మిగిలిన గ్యారంటీ పథకాలు ప్రజలకు చేరేవిధంగా శ్రీకారం చుట్టిందని, ప్రజలు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, తండా ప్రజలు పాల్గొన్నారు.

## చిరుధాన్య పంటలతో భూసార వృద్ధి

*తరిగొప్పుల, డిసెంబరు 28 (ప్రభాతవార్త) :* మానోస్ యానిదాస్ లోడీ సాంఘిక సేవాసంస్థ డైరెక్టర్ సింగిరెడ్డి ఇన్నారెడ్డి ఆదేశానుసారం తరిగొప్పుల మండలకేంద్రంలోని చింతల్ తండా, బొద్దాయి తండాలలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ బాలశౌరి సూచన మేరకు తరిగొప్పుల మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ కోడం సత్యనారాయణ రైతులకు చిరుధాన్య పంటలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎక్కువగా మొక్కజొన్న, పత్తి, వరి లాంటి పంటలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారని, అలా కాకుండా చిరుధాన్యాలు పండించుకున్నట్లయితే భూసారం పెరుగుతుందని, వాటిని ఆహారంగా తీసుకున్నట్లయితే ఆరోగ్యకరంగా ఉంటారని, ఈ పంటలను సేంద్రియ వ్యవసాయ పద్ధతులలో అనగా వర్మీకంపోస్టు ఎరువు, నల్లరేగడి, పశువుల పెంట గొర్రె ఎరువు కోడి పెంట లాంటివి మాత్రమే ఉపయోగించి పండించి రసాయనిక ఎరువులు తగ్గించుకోవాలని వివరించారు. అనంతరం రైతులకు పెసర, శనగ, పచ్చజొన్న, ఉలువలు, నువ్వుల విత్తనాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో లోడీ సిబ్బంది కనకం రవీందర్, భూక్య భిక్షపతి, తిరుమల, రమేష్, రైతులు సారయ్య, పాండ్యాల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు గుర్తింపు ఇచ్చి సంక్షేమ పథకాలు అందచేయాలి

*జనగామ టౌన్, డిసెంబరు 28 (ప్రభాతవార్త) :* తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇచ్చి వారికి ప్రత్యేక సంక్షేమాలు అందచేయాలని బీజేపీ పార్టీ తరుపున డిమాండ్ చేయడం జరుగుతుందని బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్ తెలిపారు. గురువారం జనగామ పట్టణంలోని ప్రెస్టన్ స్కూల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం పేరుతో నిర్వహిస్తున్న దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమంలో మొదటినుంచి పోరాడి తెలంగాణ ఉద్యమ కేసులను ఎదుర్కొన్న బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్ దరఖాస్తును అందచేశారు. ఈసందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ఉన్న కేసులు క్రైం నెం.198/2011 యు/ఎస్ 147,427,504, 341, 290 ఆర్/డబ్ల్యు 149 ఐపీసీ ఆఫ్ పీఎస్ జనగామ, 21,జూలై 2011. ఏ-5 నింపి దరఖాస్తులో పేర్కొని అభయహస్తంలో దరఖాస్తును అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇచ్చి వారికి ప్రత్యేక సంక్షేమాలు అందచేయాలని బీజేపీ పార్టీ తరుపున డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో సూరజ్, హరిప్రసాద్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, మధు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో రాజకీయ వివక్షకు తావు లేదు

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నర్సంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణం 1వ వార్డులో అభయ హస్తం ప్రజా పాలన కార్యక్రమాన్ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి నాయకురాలు సోనియా గాంధీ ఆలోచనలతో మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రమాణ స్వీకారం రోజే ఆరు గ్యారంటీ పథకాల అమలుకు శ్రీకారం చుట్టారని కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని చేయగలిగేది చెబుతుందని వంద రోజులలో అమలు చేస్తామని ఎన్నికల ప్రచారంలో ప్రజలకు విన్న వించుకున్నమని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెల రోజులలోపే అమలుకు శ్రీకారం చుట్టిందని, ఆరు గ్యారంటీ పథకాలు అమలు పరచడంలో అధికారులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరించి అట్టడుగు వర్గాల నిరుపేదలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందే విధంగా కృషి చేయాలని, దరఖాస్తుల స్వీకరణ అభ్యర్థుల ఎంపిక చేసే క్రమంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా శాంతి యుతమైన వాతావరణంలో లబ్ధిదారుల ఎంపిక కొనసాగించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ అభిమానులు ప్రజలకు చేదోడువాదోడుగా సహకరించి కార్యక్రమం విజయవంతమయ్యే విధంగా కృషి చేయాలని సూచించారు. ఒకే అప్లికేషన్ ద్వారా 5 గ్యారంటీ పథకాలకు లబ్ధి చేకూరుతుందని, రేషన్ కార్డు, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతినెల 2500 రూపాయలు, 500లకే గ్యాస్, ఇందిరమ్మ పథకంలో ఇల్లుకు 5 లక్షల రూపా యలు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి



స్థలంతో పాటు 5 లక్షల రూపాయలు, జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, చేయూత పథకం ద్వారా వృద్ధులకు, వితంతువులకు, గీత కార్మికులకు, చేనేత కార్మికులకు, డయాలసిస్ బాధులకు, ఎయిడ్స్ వ్యాదిగ్రస్తులకు, బీడీ కార్మికులకు, ఒంటరి మహిళలకు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డివో కృష్ణవేణి, మున్సిపాలిటీ కమిషనర్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఆశా వర్కర్లు, ఆర్పీలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**అక్కల్‌చెడ ప్రజాపాలనలో ఎమ్మెల్యే దొంతి**

**చెన్నారావుపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

ఎలాంటి వివక్షత లేకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ద్యేయమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తొలిసారిగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో ఎమ్మెల్యే గురువారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల అమలుపై ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పనిచేస్తుంద



న్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన వారందరికి అందిస్తామన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టింద న్నారు. తిరిగి తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్‌పై నమ్మకంతో మరోసారి అధికారాన్ని ఇచ్చిందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రజాపాలన కొనసాగుతుంద న్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ రాజ్యంతో తెలంగాణ ప్రజల కళ నెరవేరబోతుందన్నారు. ముఖ్యంగా పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, గృహలక్ష్మి, వంటి అనేక కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయ న్నారు. గత బిఆర్ఎస్ పాలనకు భిన్నంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుంద న్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. జనవరి 6 కాకుండా ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. ఇందుకు అధికారులు సమన్వయంతో వ్యవహ రిస్తూ పథకాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాదావత్ విజేందర్, గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో భారతి, ఎంపివో శ్రీధర్‌రావు, ఉపసర్పంచ్ వీరన్నతో పాటు పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణతో పాటు ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 2వ రోజు కొనసాగిన ద్వితీయ పుష్కర కుంభాభిషేకం



**నర్సంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణం యందు గురువారం శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహోత్సవంలో ద్వితీయ పుష్కర కుంభాభిషేకం 2 రోజులుగా కొనసాగుతూ వేద పండితులు మాన్యశ్రీ బ్రహ్మశ్రీ సి వెంకటేశ్ శర్మ పూజ నిర్వహణలో యాగశాల యందు హోమ గుండాల చుట్టూ దంపతులు నూతన వస్త్రాలు కట్టుకొని కూర్చొగా నామ గోత్రలచే పాడివంటలు, సుఖ సంతోషాలతో మంచి ఆరోగ్యంతో ప్రజలు సమస్త లోక సుఖినోభవంతుగా ఘనంగా పూజ నిర్వంచగా ఈ దేవాలయం అయ్యప్ప సొంతం మనమంతా సేవకులమంటూ, పడిమెట్ల ముందు భాగంలో అయ్యప్ప స్వామి ఆంజనేయస్వామి పంచలోహ విగ్రహాలకి అభిషేకాలు చేస్తూ భక్తులకు ముక్కోటి దేవతలు పూజలో కూర్చున్న అనుగ్రహన్ని కల్పిస్తూ పూజలు నిర్వహించగా 43వ రోజు అన్నదానంగా పాల్గొన్న దాతలు డాక్టర్ అంద్రు రాజేంద్రప్రసాద్ వనజరెడ్డి, మిట్టపల్లి జగ్గారావు అత్తమ్మ మల్లురి కొడిపెల్లి దామోదర్‌రావు స్వరూప, కొన్నేరు రాజ్‌కుమార్ చంద్రకళ, వరంగల్ వాస్తవ్యులు సింగరికొండ మహాన అన్నపూర్ణలు నూతన వస్త్రాలు ధరించి స్వామివారి నైవేద్యం తలపై స్వీకరించి అభిషేకాలలో పాల్గొని మాలదార స్వాములకు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య గుప్త, చింతల కమలాకర్ రెడ్డి, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, శింగిరికొండ వేణుగోపాల్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

**దుగ్గొండి, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్‌ముదిరాజ్ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షల పుస్తకాలు గురువారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ పిల్లలకు మేపా అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందిస్తారన్నారు. కష్టపడి ఇష్టంతో చదివితే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు. ప్రతి ఒక్కరు మెపాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం 15మంది ముదిరాజ్ పిల్లలకు 15వేల విలువ గల పోటీ పరీక్షల పుస్తకాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో దండు రాజు, మేక నవీన్, జన్ను రవి, దండు చిరంజీవి, జెటబోయిన ప్రభాకర్,



గాలి సంపత్, దండు శ్రీనివాస్, మేక అనిల్, దండు కర్ణాకర్, దండు అఖిల్, మేక చందు, గంగరబోయిన నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఆర్టీసీ షాపు టెండర్ల చివరి తేది జనవరి 2

**-నర్సంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త**



ఆర్టీసీ బస్టాండ్‌లలో షాపు టెండర్ల కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు స్థానిక ఆర్టీసీ నర్సంపేట డిపో మేనేజర్ కె.ప్రసూనలక్ష్మీ గురువారం ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు. నర్సంపేట బస్టాండ్‌లో 8 షాపులు, నెక్కొండ బస్టాండ్‌లో 3 షాపులు, నల్లబెల్లి బస్టాండ్‌లో 1 షాపు, గూడూరు బస్టాండ్‌లో 5 షాపులు మొత్తం నర్సంపేట డిపో పరిధిలో 17 షెట్టర్ షాపులను టెండర్ అప్లికేషన్ ఫారములు కోరడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఆసక్తి గల వ్యాపాస్తులు నర్సంపేట డిపో మేనేజర్ కార్యాలయంలో అప్లికేషన్ ఫారములు లభించునని, షాపు టెండర్ల చివరి తేది జనవరి 2 వరకు ఉందని డీఎం ప్రసూనలక్ష్మీ తెలిపారు. జనవరి 3న వరంగల్ ఆర్ఎం ఆఫీస్‌లో డ్రా తీయబడునని ఆమె తెలిపారు. ఇట్టి అవకాశాన్ని వ్యాపారస్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ప్రజాపాలన అభయహస్తం పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి-ఆర్డీవో



**నర్సంపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

నర్సంపేట మండలంలోని రాజేశ్వరరావు పల్లె గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం కార్యక్రమాన్ని నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజల నుండి ఆర్‌డివో అభయహస్తం దరఖాస్తు ఫాములను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మార్వో విశ్వక్ ప్రసాద్, పంచాయతీ సెక్రెటరీ కృష్ణవేణి, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కీసరి అజయ్, ఏఎన్ఎం శైలజ, సీఏ పాసికంటి జనార్ధన్, ఫీల్డ్ అసిస్టెంట్ శీను, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చెన్నారావుపేట, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చెన్నారావుపేటలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేదల పక్షాన ఉంటుందన్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆదరిస్తుందన్నారు. అలాగే పార్టీ కోసం కష్టపడి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నర్సయ్యగౌడ్, ఎంపిపి బాదావత్ విజేందర్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, మండల ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్, బండి హరీష్, తొగరు చెన్నారెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ, శ్రీనివాస్, బిక్షపతి, హంస బద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి

**భూపాలపల్లి, డిసెంబర్28, ప్రభాతవార్త**

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం సమస్యలతో సతమతమవుతున్నదని, ప్రధానంగా సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, కేజీబీవీలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచుతామని ప్రకటించినా అమలు కాలేదని, ఫీజు



రియంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ గత నాలుగేళ్ల నుండి బకాయి పడ్డాయని అన్నారు. పేద విద్యార్థుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కమల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్స్ జిల్లా నూతన కార్యవర్గం

**భూపాలపల్లి, డిసెంబర్28, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లాలోని పలు మండలాలకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు హాజరై జిల్లా నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా గడ్డం రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఏరుకొండ రాజేంద్రప్రసాద్, ప్రచార కార్యదర్శిగా బూడిద సురేష్‌లు ఎన్నికయ్యారు.

## మృత కుటుంబానికి సహాయం

**భూపాలపల్లిరూరల్, డిసెంబర్28, ప్రభాతవార్త**



భూపాలపల్లి పట్టణంలోని సెగ్గెంపల్లికి చెందిన గండ్ర సత్తన్న అభిమాని గజ్జెనవీన్ తాత ఇటీవల మరణించగా గురువారం యూత్ కాంగ్రెస్ నాయకులు సహాయం అందజేశారు. మృతుని చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం 25 కిలోల బియ్యం అందజేయగా ఈ కార్యక్రమంలో నాయకులు బౌతు విజయ్‌కుమార్, బామండ్లపల్లి అశోక్, దుర్గం శ్రీకాంత్, దుర్గం ఆంజనేయులు, ఆకుదారి సంపత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అధికారులు సహకరించాలి

### - జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి

**లింగాలఘణపురం, డిసెంబరు 28 ప్రభాతవార్త :**



ప్రజలు దరఖాస్తు చేసుకునే సమయంలో అధికా రులు సహకరించాలని జడ్పీటీసీ, బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు గుడివంశీధర్‌రెడ్డి కోరా రు. లింగాలఘణ పురం మండలం నెల్లుట్ల గ్రామం, కుందారం గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామసభ-ప్రజాపాలన కార్యక్రమానికి జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు దరఖాస్తు చేసుకునే సమయంలో అధికారులు వారికి సహకరించాలని కోరారు. అభయహస్తం దరఖాస్తులో ప్రజలకు ఉన్న సందేహాలను ప్రభుత్వం పునరాలోచన చేసి నిర్ణయం తీసుకోవాలన్నారు. నెల్లుట్ల సర్పంచ్ చిట్లస్వరూపరాణి భూపాల్‌రెడ్డి, తహసీల్దార్ వినయలత, ఉపసర్పంచ్ నర్సింగ ఎల్లస్వామి, కుందారం ఉపసర్పంచ్ ఎండి.ఖలీల్, నేలపోగుల సర్పంచ్ దూసరి గణపతి, జిల్లా నేతలు బొల్లంపల్లి నాగేందర్, బోయిని రాజు, మాజీ ఎంపీటీసీ గుర్రం బాలరాజు, గొరిగె మల్లయ్య, కొత్తకొండ గోవర్ధన్, గుర్రం బాలరాజు, జెగ్గం ఆనంద్, నల్లమైసయ్య, కొయ్యడ చంద్రయ్య, పెరబోయిన కుమార్, పెరబోయిన మధు, భాస్కర్, రాంచందర్, ఆగరాజు, ఉపేందర్, పద్మ, కావ్య, రాధిక, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**టేకుమట్ల, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కోటగిరి సతీష్ మట్లాడుతూ, 139 సంవత్సరల కాంగ్రెస్ పార్టీకి దేశ స్వాతంత్రం తెచ్చిన గొప్ప చరిత్రగల పార్టీ అని అన్నారు. మన కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి మన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ఎప్పుడు ప్రజల కోసం పాటుపడేది ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ స్థాపించి 138 సంవత్సరాలు పూర్తయి 139 సంవత్సరంలోకి అడుగిడిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని, కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వం నడుస్తుంది అని సందర్భంగా సతీష్ గౌడ్ అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శులు వైనాల రవీందర్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి, మాధం కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శిలు ధాసరపు సదానందం, బండి రవీందర్, సంపత్, కోశాధికారి శాస్త్రాల కిరణ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూనెటి రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఐలయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు సట్ల కొమురయ్య, తోట గట్టయ్య, వంగ కుమరస్వామి, కుర్రె ప్రభాకర్, మండల నాయకులు వంగ నరేష్, లింగంపల్లి కిరణ్ రావు, కోయల చిరంజీవి. ఎలబోయిన రాజేందర్, అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. చిలక రవి, సోషల్ మీడియా ఇన్చార్జీ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**టేకుమట్ల డిసెంబర్ 28, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని వాగ్దానానికి కట్టుబడి అర్హులైన పేద ప్రజలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు గురువారం అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలో సర్పంచ్ పొలాల సర్తోత్తంరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమానికి భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై మట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమం డిసెంబర్ 28 నుంచి జనవరి ఆరు వరకు గ్రామ సభల ద్వారా నిర్వహించడం జరుగుతుందని, అర్హులైన నిరుపేదలు 6 గ్యారంటీల పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం కోసం దరఖాస్తు సమర్పించాలని ఆయన అన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లో రెండు గ్యారెంటీలు అమలు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కే దక్కిందని, మొదటగా మహిళలకు ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణం అమలు చేశామని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచడం జరిగిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పేర్కొన్నారు. తహశీల్దార్ పి మంజుల, ఎంపిడివో పనస అనిత, ఎంపిఒ సురేష్, జెడ్పిటిసి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపిపి ఐలయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గునిగంటి మహేందర్‌గౌడ్, ఎంపిటిసి ఆది సునీత రఘు పాల్గొన్నారు.

# కార్మికుల ప్రయోజనాలను కాపాడుతాం

**భూపాలపల్లి, డిసెంబర్28, ప్రభాతవార్త**

సింగరేణి కార్మికులు ఎంతో నమ్మకంతో గుర్తింపు హోదాను ఇచ్చినందున వారి ప్రయోజనాల కోసం పని చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని కామ్రేడ్ కొమురయ్య భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్‌తో కలిసి మాట్లాడారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించిన కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 12 ఏళ్ల అనంతరం ఏఐటియుసిని ఆదరించి గెలిపించిన కార్మికుల హక్కుల కోసం యాజమాన్యంతో పోరాడి సాధిస్తామని



పేర్కొన్నారు. సింగరేణిలో గెలిచినా, ఓడినా నిరంతరం వారి పక్షాన పోరాడే సంఘం కేవలం ఏఐటియుసి మాత్రమే అని, ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేసేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. సింగరేణి ఎన్నికలు కేవలం ట్రేడ్ యూనియన్‌కు సంబంధించినవని, తెలంగాణలో ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ కార్మికులను ప్రలోభాలకు గురిచేసిందని, ఐఎన్‌టియుసి గెలుపు కోసం మంత్రుల, ఎంఎల్ఏలు గనుల వద్ద ప్రచారం చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సింగరేణిలో ఎన్నికలు రాజకీయాలకు అతీతంగా జరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. సింగరేణిలో నూతన గనులను చేపట్టి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామని, సొంతింటి పథకం, మారుపేర్ల సమస్య వంటి అనేక సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకులు సుధాకర్‌రెడ్డి, మాతంగి రాంచందర్, ఆసీఫ్ పాష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**కురవి,డిసెంబర్28,ప్రభాతవార్త**

జాతీయ కాంగ్రెస్ పార్టీ 138సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను గురువారం మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సిసెల్ అధ్యక్షుడు గొల్లపల్లి రజనీకాంత్, మండల ఉపాధ్యక్షుడు బాలగాని శ్రీను, ప్రధాన కార్యదర్శి అవిరె మోహన్‌రావు, పట్టణ అధ్యక్షుడు నారాయణ రాజేంద్రకుమార్, బానోత్ రమేష్‌నాయక్, రామునాయక్, నాగేశ్వర్‌రావు, లక్ష్మారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, లింగయ్యనాయక్, కొర్ని రవీందర్‌రెడ్డి, మేక దామోదర్‌రెడ్డి, అనిల్, వీరన్న, వీరభద్రం, లక్ష్మణ్‌నాయక్, మల్లయ్య, బాలకృష్ణ, సారయ్య, చిన్నం గణేష్, విశ్వనాథం, కృష్ణ, కిషన్‌నాయక్, నాగరాజు, మోహన్, నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బిబినాయక్ తండాలో ప్రజా పాలన కార్యక్రమం



**కురవి,డిసెంబర్28,ప్రభాతవార్త**

మండలంలోని బిబినాయక్ తండా గ్రామపంచాయతీలో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిడివో సరస్వతి హాజరై ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ నెల 27 నుండి జనవరి 6వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. నాలుగు పేజీల ఫారాన్ని జాగ్రత్తగా నింపి అధికారులకు అందజేసి రశీదును తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజుఖాన్, ఆర్ఐ లక్ష్మి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు జాటోతు వీరన్న, అరుణనగేష్, పార్వతిపాండు, అంగన్వాడి టీచర్ బోడ పద్మ, సరోజ, శారధ, రవీందర్, మహేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని ఎలకచెట్టుతండాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేజావత్ అమిరిబాయి, తహశీల్దారు సునిల్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్, వార్డు సభ్యులు రమేష్, శ్రీను, వీరన్న, భాస్కర్, సర్వన్, నాయకులు మల్సూర్, శంకర్, కిషన్, సుమన్, వెంకటేశ్, అధికారులు, ఆశ కార్యకర్తలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## విజయవంతంగా కొనసాగుతున్న ప్రజాపాలన

**సీరోలు,డిసెంబర్28,ప్రభాతవార్త**

మండలకేంద్రంలో పాటు వివిధ గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని పంచాయతీ కార్యదర్శి గురుస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటిలకు సంబందించిన ధరఖాస్తులను స్వీకరించామన్నారు. ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రతి ఒక్కరి ధరఖాస్తును స్వీకరిస్తామన్నారు. ప్రతి కుటుంబానికి ఒక ధరఖాస్తును మాత్రమే అందజేయాలని వచ్చే నెల 6వ తేదీ వరకు ధరఖాస్తు ఫారాలు అందజేయవచ్చని తెలిపారు. ఆయన వెంట ఎఫ్.ఎ వెంకటప్పయ్య, కారోబార్ బాలు, నాయకులు బి.రమేష్, పాశబోయిన రమేష్ ఉన్నారు.



## పిల్లలను చట్టబద్ధంగానే దత్తత తీసుకోవాలి



**మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,డిసెంబర్28,ప్రభాతవార్త**

పిల్లలను చట్టబద్ధంగానే దత్తత తీసుకోవాలని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి పి.చంద్రశేఖర ప్రసాద్ తెలిపారు. గురువారం జిల్లా కోర్టులో దత్తత నియమనిబందనల పై కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా శిశుసంక్షేమశాఖ ద్వారా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆత్తత ప్రక్రియ జరుగుతుందన్నారు. ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. దత్తత పేరుతో పిల్లలను విక్రయించడం చట్టరిత్యా నేరం అన్నారు. ప్రస్తుతం చట్టాలు సులభతరంగా మారాయని క్రమపద్ధతిలో దత్తత మార్గాన్ని సులభతరం చేసుకోవచ్చన్నారు. చట్టవిరుద్దంగా పిల్లలను పెంచుకోవడం నేరమని చట్టావిరుద్ధంగా పిల్లలను దత్తత ఇచ్చినా, తీసుకున్నా వారికి 3సంవత్సరాల జైలుశిక్ష, లక్ష రూపాయల జరిమానా విదించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి మౌనిక, జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలకమారి వెంకటేశ్వర్లు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పిరికిపండ్ల అశోక్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి నరేష్, చైల్డ్‌లైన్ సూపర్‌వైజర్ ప్రభు, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ స్వరాజ్యం వైపు ముందడుగు

### డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్



**మరిపెడ,డిసెంబర్28,ప్రభాతవార్త**

చివరి పేదవాడి వరకు రాష్ట్ర సంక్షేమ పథకాలు అందిస్తూ గ్రామ స్వరాజ్యం వైపు అడుగులు వేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని6వ వార్డులో ప్రజాపాలన అభయహస్తం కార్యక్రమాన్ని ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలముందు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన 6గ్యారెంటి పథకాలను దశలవారిగా అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు 10లక్షల ఆరోగ్య భీమా పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఆరు పథకాలకు ఒకే ధరఖాస్తు స్వీకరిస్తున్నామని అన్నారు. అర్హులైన వారు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా ప్రతి 100కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కట్టుదిట్టంగా గ్రామసభల్లో మహాలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మఇల్లు, గృహజ్యోతి, చేయూత పథకాలను అర్హులకు అందేవిధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తొర్రూరు ఆర్డివో నర్సింహారావు, డిఎస్పి వెంకటేశ్వరబాబు, మరిపెడ కమిషనర్ ఎ.రాజు, వార్డు కౌన్సిలర్ పద్మ, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, వి.యుగంధర్‌రెడ్డి, కె.రవీందర్‌రెడ్డి, అంబరీష, అప్జల్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బలోపేతానికి కృషిచేస్తా

**మరిపెడ,డిసెంబర్28,ప్రభాతవార్త**

మండలంలోని ఎలక్ట్రీషియన్ యూనియన్ బలోపేతానికి కృషిచేస్తానని, సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులోఉంటానని మరిపెడ మండల ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ యూనియన్ నూతన అధ్యక్షుడు బయ్య రవి అన్నారు. గురువారం మండల ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బయ్యరవి, ఉపాధ్యక్షునిగా శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు శంకర్, జాయింట్‌సెక్రటరీగా ఉల్లోజు సుధాకర్, కోశాధికారిగా భాషిపంగు నాగరాజు, రైటర్ ఆంగోతు రవికుమార్, ఆర్గనైజర్ సెక్రటరీగా బల్ల సతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ



**మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్28,ప్రభాతవార్త**

తెలుగు సమితి ఆఫ్ నెబ్రస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ముడుపుగల్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, ప్యాడ్లు, కంపాక్స్, పెన్నులు తదితర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి మాట్లాడుతూ స్ఫూర్తి ఎడ్యుకేషన్, తెలుగు సమితి ఆఫ్ నెబ్రస్కా ఇరువురి ఆధ్వర్యంలో పెద పిల్లలకు సహాయం చేయడం అభినందనీయం అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని దాతలు ముందుకు వచ్చి పెద పిల్లలకు సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిలుకర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణయ్య, ఉపాధ్యాయులు యాకయ్య, వెంకటేశ్వర్లు, సునిత, ఇద్దయ్య నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఆహర్నిశలు కష్టపడాలి

### మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్



**మహబూబాబాద్,డిసెంబర్28,ప్రభాతవార్త**

అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే విద్యార్థులు ఆహార్నిశలు కష్టపడి చదవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని బాలికల కళాశాలను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా బాలికల కళాశాలకు రావడం సంతోషకరంగా ఉందన్నారు. కళాశాలలో ప్రిన్సిపల్‌తోపాటు లెక్చరర్‌ల బృందం మంచి అనుభవం కలిగిన వారు ఉన్నారని వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థినిలకు సూచించారు. క్రమశిక్షణతో కూడుకున్న విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. నేను కూడా విద్యార్థి దశలో చాలా కష్టపడి చదివి పేరున్న కాలేజిలో ఇండియాలో టాప్ కాలేజిలో సీటు సంపాదించి డాక్టర్ వృత్తిని కొనసాగి ఇప్పుడు మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలుపొందానని అన్నారు. అందుకు నేను ఆహర్నిశలు కృషిచేసి ఈ స్థానానికి వచ్చానని గుర్తుచేశారు. మీరు కూడా ఎంచుకున్న లక్ష్యానికి దానికి అనుగుణంగా కష్టపడి చదివి మంచి ఉద్యోగం సంపాదించి మీ తల్లిదండ్రులకు, గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని ఆయనకోరారు. కళాశాలలో క్రీడల కొరకు స్థలాన్ని, ఇతర సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కళాశాలలో వివిధ గ్రూపులలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినీలకు నోటుబుక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో చుక్కల ఉదయ్‌చందర్, మహ్మద్ ఖలీల్, ఎన్ఎస్ఎస్‌పిఓజె స్వాతి, పర్వీన్‌బెగం, స్వరూపరాణి, రవికిరణ్, అద్యాపక, అద్యాపకేతర బృందం విద్యార్థి బృందం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేదలకు న్యాయం : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు,డిసెంబర్ 28,(ప్రభాతవార్త)

కాంగ్రెస్ తోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు అన్నారు.గురువారం కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మండలంలోని పత్తేపురం గ్రామంలో ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో కలిసి ఝాన్సీ రెడ్డి కా ంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కీలకపాత్ర పోషించింది కాంగ్రెస్ అని అన్నారు.ఎంతో మంది స్వతంత్ర పోరాటంలో భాగస్వాములు అయ్యి కుటుంబాలను,ఆస్తులను త్యాగం చేసి ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు.ఒకవైపు ప్రజలు కనీస అవసరాలు తీర్చడం,మరోవైపు దేశాన్ని పటిష్టం చేయడంలో కా ంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిన సేవలు ఆదర్శనాయమని అన్నారు.50 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక పరిపుష్టి గల దేశంగా



తీర్చిదిద్దారు.సోనియ,పీవీ,మన్మోహన్,రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ లాంటి వాళ్ళు దేశం కోసం నిరంతరం శ్రమించారన్నారు.దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాం క్షలు తీర్చినా అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అయ్యిందని చెప్పుకొచ్చారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కా ంగ్రెస్ పార్టీని విజయ తీరాలకు తీసుకెళ్లి రాహుల్ గాంధని ప్రధానిని చేయాలని కోరారు.రాహుల్ గాంధీ త్వరలో చేపట్టే యాత్రను విజయవంతం చేసేందుకు,ప్రతి కార్యకర్త తమ వంతు సహకారం అందించాలన్నారు.పాలకుర్తిలో కా ంగ్రెస్ జెండా ఎగరవేయడంలో పార్టీ కార్యకర్తల కృషి మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు సోమరాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,కా ంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము, నర్కూటి గజానంద్,తూనం రోజా ప్రభుదాస్,కాంగ్రెస్ జిల్లా నాయకులు పెదగాని సోమయ్య,మొగుళ్ల అశోక్ గౌడ్,చాపల బాపురెడ్డి,జలకం శ్రీనివాస్,కొమరయ్య,ధరావత్ సోమన్న,అశోక్ రెడ్డి,బిక్షం గౌడ్,ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్ యాదవ్,యూత్ మండల అధ్యక్షుడు అభిరాం నాయక్,యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, మహిళా మండల అధ్యక్షురాలు శీలం హరిత, నాయకులు అలువాల సోమయ్య, రామ్మూర్తి యాదవ్,మల్లేష్ గౌడ్, మహేందర్, శ్రీనివాసచారి, దీకొండ శ్రీనివాస్, వరప్రసాద్, ముదసాని సురేష్, మధు, వెంకట్ రెడ్డి,కిషన్ యాదవ్, మనోహర్,ముదసాని సురేష్, భూతం భరత్, దేవేందర్ యశోద పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అద్దె బస్సు ఓనర్లను ఆదుకోవాలి

తొర్రూరు,డిసెంబర్ 28,(ప్రభాతవార్త)



అద్దె బస్సు ఓనర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అద్దె బసుసల ఓనర్స్ అసోసియేషన్ వరంగల్ రీజియన్ అధ్యక్షుడు మారుపెల్లి రామ్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.గురువారం స్థానిక డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపో మేనేజర్‌కు పరిమళకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.దాంతో ప్రయాణికులు చెయ్యి ఎత్తిన చోట బస్సు ఆపడం కెపాసిటీకి మించి బస్సులలో ప్రయాణికులు ఎక్కడ వలన అధిక లోడ్ భారతం టైర్లు పంచర్లు కావడం ఎ ఎం పి ఎల్ కోల్పోవడం ఇతర రిపేర్లు రావడం జరుగుతుందని దాంతో బస్సు ఓనర్లు నష్టపోవలసిన పరిస్థితి వచ్చిందని తెలిపారు.ఆర్టీసీ యాజమాన్యం ఇట్టి విషయాలను గమనించి అద్దె బస్సు ఓనర్లను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో హైయర్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జన్నపురెడ్డి వెంకటరెడ్డి,సభ్యులు సుధాకర్,హనుమాండ్ల ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి సంక్షేమ పథకాలు అందడమే లక్ష్యం : ఎమ్మెల్యే

నర్సింహులపేట,డిసెంబర్ 28, (ప్రభాతవార్త)

ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందచేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ ప్రభుత్వ చీఫ్‌విఫ్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు.గురువారం మండలంలోని పెద్దనాగారం స్టేజీ జిపి పరిధిలోని సర్పంచ్ బొబ్బ సామిరెడ్డి అధ్యతన నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభకు ముఖ్య అతిధిగా పాల్గొని అర్జిదారుల నుండి వచ్చిన ధరఖాస్తులను స్వయంగా స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మెనిపెస్టోలో బాగంగా అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అభయహస్తంతో పాటు 6గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు.ఈ క్రమంలో ప్రజలనుండి నేడి జనవరి 6వరకు ధరఖాస్తులు స్వీకరించి పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుందన్నారు.ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చూసుకోవాలని సూచించారు.

**కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా :**

ప్రజలకు, కార్యకర్తలకు తాము ఎల్లవేళల అందుబాటులో ఉండి,కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని కాంగ్రెస్ ప్రభుత్వ చీఫ్‌విఫ్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రానికి ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత తొలిసారిగా విచ్చేసిన సంధర్భంగా మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు,మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీవెంకటేశ్వర పంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....తన నియోజకవర్గం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామన్నారు.నియోజకవర్గం అభివృద్దిలో ప్రత్యేక దృష్టిపెట్టి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.నియోజకవర్గంలో ముఖ్యంగా బెల్లం,ఇసుక అక్రమ రవాణాను నియంత్రించడానికి పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఉంటుందన్నారు. మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి,బొబ్బ సామిరెడ్డి, రజినికాంత్, రఫీ, ఖాన్, మల్లయ్య,తోట సురేష్,సతీష్ గౌడ్,రమేష్, గుండగాని వెంకన్న, అనిల్,మార్క రమేష్, వెంకట్‌రెడ్డి, బిక్షం, సోమలింగం, మధు, రఘు, యాకయ్య,అనీల్,యాదగిరి,మున్వర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరాములోరికి అంక్షింతల శోభాయాత్ర

నర్సింహులపేట,డిసెంబర్ 28, (ప్రభాతవార్త)

మండల కేంద్రంలో గురువారం ఆయోధ్య రాములోరికి అంక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు.అయ్యప్ప గురుస్వాములు మొగులగాని యాదగిరి,అనుమాండ్ల వెంకట్‌రెడ్డి,గౌని విజయ్,శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థాన అలయ చైర్మెన్ బొల్లం రమేష్,ప్రధాన అర్చకులు నందనాచార్యులు,శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు కుమారాచార్యులు,గ్రామ ఉప సర్పంచ్ కర్ల నాగన్న,దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్,కన్య స్వాములు,రామ భక్తులు శ్రీరామ్ భరత్,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడలకు ఆదర్శ పాఠశాల విద్యార్థులు

నర్సింహులపేట,డిసెంబర్ 28, (ప్రభాతవార్త)



ఈ నెల 30 నుండి జనవరి 6వరకు నిర్వహించే జూనియర్ నెట్‌బాల్ క్రీడలకు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు పూర్ణిమ,నిత్య హరిత,నవ్యశ్రీ,చందన,రఘు,ఇసాక్‌లు ఎంపికైనట్లు ఇంచార్జీ ప్రిన్సిపాల్ మల్లేశ్వర్‌రావు తెలిపారు.పాఠశాల పిడి శ్రీనుతోపాటు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# ఎమ్మెల్యేను కలిసిన పిఆర్‌టియు నాయకులు

నర్సింహులపేట,డిసెంబర్ 28, (ప్రభాతవార్త)



ఇటీవల డోర్నకల్ ఎమ్మెల్యేగా గెలుపొందిన తరువాత మండల కేంద్రానికి విచ్చేసిన సంధర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ రామచంద్రునాయక్‌ను మండల పిఆర్‌టియు సంఘం ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందచేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ కార్యదర్శి సంజీవ,పిఆర్‌టియు నాయకు మోహన్‌రెడ్డి,రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య అక్షింతలకు ఘనస్వాగతం

ఇనుగుర్తి,డిసెంబర్ 28, (ప్రభాతవార్త)



ఆయోధ్య శ్రీరాములు వారి కలశం,అక్షింతలు ఇరుగుర్తి మండల కేంద్రానికి గురువారం చేరుకున్నాయి.మానుకోట రామతీర్థ క్షేత్ర సభ్యులు జిల్లాలోని అన్ని మండలాలకు అందచేశారు.ఇందులో బాగంగా మండల బాధ్యులు తిరునగరి కృష్ణమాచార్యులకు అందచేయగా మహిళలు, అయ్యప్ప స్వాములు పురప్రముఖులు కలిసి అక్షింతలను శిరస్సుపై ధరించి వాటిని మండల కేంద్రంలోని నరసింహాస్వామి ఆలయం,చిన్ననాగారం ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఈనెల 30న జరిగే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జనగామ టౌన్, డిసెంబరు 28 (ప్రభాతవార్త) :



ఈనెల 30న (శనివారం) జనగామ జిల్లా కోర్టులో జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ చైర్మన్, ప్రధాన జిల్లా కోర్టు న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ, కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ గురువారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈనెల 30వ తేదీ ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జాతీయ లోక్ అదాలత్‌ను జనగామ కోర్టు ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా సామరస్యంగా పరిష్కరించుకోదగ్గ కేసులలో రాజీపడదగ్గ చెక్‌బౌన్స్, క్రిమినల్, సివిల్ వివాహ కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటి కేసులు, బ్యాంకు కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ ఇతర కేసులను కూడా పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేసులు ఏమైనా రాజీపడల్సినవి ఉంటే పెద్దమొత్తంలో పాల్గొని రాజీపడ దగ్గకేసులన్నింటిని పరిష్కరించుకోవాల్సిందిగా తెలియచేశారు.

# ప్రశాంతంగా సాగిన తొలిరోజు ధరఖాస్తుల స్వీకరణ

**ఆరు గ్రామాల్లో 450 ధరఖాస్తులు**

**గూడూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

గూడూరు మండలంలో ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణ తొలిరోజు ప్రశాంతంగా ముగిసింది. ముందుగా నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం గురువారం మండలంలోని ఊట్ల, హనుమాన్‌తండా, జగన్నాయకులగూడెం, చక్రుతండా, దుబ్బగూడెం, పాటిమీదితండా గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి ఆయా గ్రామాల ప్రజల నుండి అధికారులు ధరఖాస్తులు స్వీకరించారు. అత్యధికంగా జగన్నాయకులగూడెం గ్రామంలో 126, అత్యల్పంగా ఊట్ల గ్రామంలో 35 మంది ఆరు గ్యారంటీ పథకాల ద్వారా లబ్ధి కొరకు ధరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. టీంలీడర్లుగా వ్యవహరించిన ఎంపిడిఓ రోజారాణి ఆధ్వర్యంలో ఉదయం జగన్నాయకులగూడెం, మధ్యాహ్నం దుబ్బగూడెం గ్రామాల్లో, తహసిల్దార్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఉదయం పాటిమీదితండా, మధ్యాహ్నం చక్రుతండా, మండల వ్యవసాయాధికారి రాకేష్ ఆధ్వర్యంలో ఉదయం ఊట్ల, మధ్యాహ్నం హనుమాన్‌తండా గ్రామాల్లో ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ చేపట్టారు. గ్రామసభ ప్రారంభంలో సిఎం సందేశం చదివి వినిపించారు. ఆయా గ్రామాల్లోని కుటుంబాల సంఖ్యను బట్టి ధరఖాస్తులు స్వీకరించేందుకు అవసరమైన మేర కౌంటర్లు ఏర్పాటు చేసారు. గ్రామసభలు నిర్వహించినచోట పోలీసుల బందోబస్తు కూడా ఏర్పాటు చేసారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ పరంగా విడుదల చేసిన ప్రజాపాలన ధరఖాస్తుపత్రాలను తొలిరోజు గ్రామసభలు నిర్వహించిన గ్రామాలకు ఈనెల 27నసే అందజేసారు. గూడూరు మండల కేంద్రంలోని



పంచాయతి కార్యాలయంలో కూడా ప్రజాపాలన ధరఖాస్తులు గురువారం అందుబాటులో ఉంచడంతో వాటిని తీసుకునేందుకు గ్రామస్తులు క్యూ కట్టారు. కొంతమంది జిరాక్స్ సెంటర్లలో కూడా ధరఖాస్తు పత్రాలు విక్రయిస్తున్నట్లు తెలుసుకున్న అధికారులు అప్రమత్తం కావడంతో ఈ తంతుకు తెరపడింది. కాగా 29న మరో ఆరు గ్రామాల్లో గ్రామసభలు జరగనున్నాయి.




## గంగారంలో కాంగ్రెస్‌జెండా పండుగ



**గంగారం, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ మండలశాఖ ఆధ్వర్యం లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు మండల పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు కాంగ్రెస్‌పార్టీ జెండాను ఎగురవేసారు. ఎంపిపి సువర్ణపాక సరోజన, జెడ్పీటీసి ఈసం రమ, వైస్‌ఎంపిపి మూడిగ వీరభద్రం కేక్ కట్ చేయగా పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్టీ శ్రేణులకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ దాని అనుబంధ సంఘాల నాయకులు ధనసరి సారయ్య, రాదారపు కొమురయ్య, ఈసం నర్సక్క, సర్పంచ్‌లు చింత సారక్క, వెంకటలక్ష్మి, చేరుకుల సారలక్ష్మి, బానోతు సేవాలాల్, గొంగ్గల భద్రయ్య, ఈసాల సారయ్య, పుల్సం సురేష్, బోడ భోజ్యా, సమ్మయ్య, సాంబయ్య, శ్రీను, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభలు ప్రారంభించిన ఎంపిపి

**గంగారం, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

మండలంలో గురువారం నుండి చేపట్టిన ప్రజాపాలన ఆరు గ్యారంటీ పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు ప్రారంభించారు. ఈమేరకు మండలంలోని బావురుగొండ గ్రామాన్ని గురువారం సందర్శించిన ఎంపిపి అక్కడ నిర్వహిస్తున్న గ్రామసభలో పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రజాపాలన గ్రామ సభలను అధికారులు కట్టుదిట్టంగా నిర్వహించాలని కోరారు. గ్రామాలలో ధరఖాస్తుల స్వీకరణకు అవసరమైన మేరకు కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ధరఖాస్తు పత్రాలను హడావిడిగా కాకుండా నిదానంగా పరిశీలించి అవసరమైతే ధరఖాస్తుదారుడికి అవగాహన కలిగించి తీసుకునే విధంగా అధికారులు తగిన సమయాన్ని



కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి ఈసం రమసురేష్, వైస్‌ఎంపిపి మూడిగ వీరభద్రపోతయ్య, ఎంపిడిఓ అపర్ణ, తహసిల్దార్ రాము, ఎంపిఓ సత్యనారాయణ, సర్పంచ్ ఈసం సమ్మయ్య, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

# దేశానికి స్వాతంత్రం తెచ్చింది తెలంగాణ ఇచ్చింది కాంగ్రెసే

**కొత్తగూడ డిసెంబర్ 28 ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవాన్ని కొత్తగూడ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అధ్యక్షతన పార్టీ జెండాను ఎగురవేసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. వ్యవసాయ రంగంకు ప్రాధాన్యత కల్పించింది, భూ పంపిణీ చేసింది, బ్యాంకులు జాతీయం చేసింది, వ్యవసాయ రైతు కు ఉచిత విద్యుత్ ఇచ్చింది,



నిరుపేదలకు గుడి బడి ఇల్లు కట్టించింది, జలవనరులు ప్రాజెక్టులు కట్టించింది, రహదారులు వేసింది, ఉద్యోగ అవకాశాలు కల్పించింది, స్త్రీ శిశు సంక్షేమం కల్పించింది, మహిళలకు హక్కు కల్పించింది, ప్రతి పౌరునికి స్వేచ్ఛ సౌభ్రాతత్వం సమానత్వం కల్పించింది, అనేక సంక్షేమ కార్యక్రమాలు రూపొందించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి చల్లా నారాయణరెడ్డి, జెడ్పీటీసి పులుసం పుష్పలతశ్రీనివాస్, జిల్లా నాయకులు బానోత్ రూప్‌సింగ్, వీరనేని వెంకటేశ్వర్లు, సుకరబోయిన మొగిలి, బిట్ల శ్రీనివాస్, బిప్రశాంత్‌రెడ్డి, కొత్తగూడ యూత్ అధ్యక్షులు ముస్కు వెంకన్న, ఉల్లేంగుల రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ కార్యదర్శి నోముల ప్రశాంత్‌యాదవ్, ఎబీసీ జిల్లా కార్యదర్శి వల్లెపు రంజిత్, బొల్లు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం

**గూడూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త**



కాంగ్రెస్‌పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు మండల పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు కాంగ్రెస్‌పార్టీ జెండాను ఆవిష్కరించారు. భారత స్వాతంత్ర్య పోరాట కాలంలో ఆవిర్భవించిన కాంగ్రెస్‌పార్టీ అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రజా సంక్షేమం కొరకే పని చేస్తున్నదని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధులతో పాటు పార్టీ జిల్లా మండల నాయకులు వాంకుడోత్ కొమ్మాలు, చంటి స్వామి, అర్రెం వీరస్వామి, అయిలబోయిన సమ్మక్క, ఎండి రసూల్, ఎలమందల శ్రీను, పానుగంటి వీరస్వామి, హెచ్చు శివకృష్ణ, నాగరాజు, లక్ష్మీనారాయణ, రాములు, కుమార్, సురేందర్, మనోజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల స్థలాన్ని కబ్జా చేయడం సిగ్గుచేటు

**కేసముద్రం, డిసెంబర్ 28, ప్రభాతవార్త**

కేసముద్రం పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ప్రభుత్వ స్థలాన్ని బిఆర్ఎస్‌పార్టీ నాయకులు కబ్జా చేయడం సిగ్గుచేటని పిడిఎస్‌యు కెయు కార్యదర్శి కామగోని శ్రావణ్ అన్నారు. కళాశాల స్థలం కబ్జాకు గురైనట్లు ఇటీవల జరిగిన ప్రచారం నేపథ్యంలో గురువారం ఆ స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికార యంత్రాంగం గత ప్రభుత్వంలో తప్పుడు ధృవపత్రాలు సృష్టించి దొడ్డిదారిలో బిఆర్ఎస్ నాయకుల పేరిట రిజిస్ట్రేషన్ చేయడం దారుణమన్నారు. ప్రభుత్వ భూముల్లో పేదలు గుడిసెలు వేసుకుంటే మాత్రం వారి వెంట పడి గుడిసెలను ధ్వంసం చేసే అధికారులు బిఆర్ఎస్ నాయకుల కబ్జాగిరికి సహకరించడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ వ్యవహారంపై స్పందించి కళాశాల స్థలాన్ని సర్వే చేయించి హద్దులు నాటించాలని, కబ్జా చేసిన వారిపై వారికి సహకరించిన అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. కళాశాల స్థలంలో సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని కోరారు.

## ఆధార్ కార్డు ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చు

**కొత్తగూడ డిసెంబర్ 28 ప్రభాతవార్త**



ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామాలలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని తహశీల్దార్ రమాదేవి అన్నారు. గురువారం మండలంలోని గోవిందాపురం, ఎదుల్లపల్లి, చెరువుముందుతండా, దుర్గారం గ్రామపంచాయితీలో నిర్వహించారు. దుర్గారం కార్యదర్శి మల్లెల కళ్యాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన అభయహస్తం 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని తహశీల్దార్ రమాదేవి ప్రారంభించారు. తహశీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. రేషన్ కార్డు ఉంటేనే దరఖాస్తు చేయాలి అనే నిబంధన లేదని ఆధార్ కార్డు జిరాక్స్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజాపాలన 28 నుండి జనవరి 6 వరకు ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరేష్, ఏఈఓ సురేష్, గ్రామస్తులు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముడి అక్షితల ఊరేగింపు

**గూడూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త**



అయోధ్యలోని శ్రీరామమందిర ప్రారంభోత్సవ నేపథ్యంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న స్వామివారి పూజిత అక్షితలు గురువారం గూడూరు మండల కేంద్రానికి చేరుకున్నాయి. ఈమేరకు స్థానిక శ్రీరామ భక్తులు అక్షితల కలశాలతో పట్టణంలో మేళతాళాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. తొలుత ఇవి జిల్లా కేంద్రానికి చేరుకోగా అక్కడి నుండి గూడూరు మండలానికి తరలించారు. స్థానిక తహసిల్ కార్యాలయం వద్ద శ్రీరామభక్తులు అక్షితలను స్వాగతించి అక్కడి నుండి శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయం వరకు పట్టణంలోని ప్రధాన వీధుల ద్వారా వాటిని మేళతాళాల మధ్య ఊరేగించారు. మండలంలోని 39 గ్రామపంచాయతీల పరిధిలోని గ్రామాలన్నింటికీ పంపిణీ చేసేందుకు మండల కేంద్రానికి చేరుకున్న ఈ అక్షితలను లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో భద్రపరిచారు. కాగా వీటిని వచ్చే మూడు రోజుల్లో గ్రామాలన్నింటికీ చేర్చనున్నట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, నరేష్, వెంకటరమణభరత్, వాల్యానందస్వామి, స్వరూపలతో పాటు పలు గ్రామాలకు చెందిన శ్రీరామభక్తులు, అయ్యప్ప దీక్షా స్వాములు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తా**

*పరకాల, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

ప్రజల వద్దకే ప్రజాపాలన అని... ప్రజాపాలనను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తా కోరారు. గురువారం పరకాల మున్సిపల్ పరిధిలోని సిఎస్ఐ పాఠశాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు క్రింది స్థాయి వరకు చేరేదాక ఉండాలన్నారు. ఎవరికి ఇబ్బందులు కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఆరు గ్యారంటీ పథకాలే కాకుండా ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే జనరల్ కౌంటర్ ద్వారా మీరు దరఖాస్తు చేయాలని అన్నారు. దరఖాస్తు ఫారంలో



తప్పులు లేకుండా చూసి నింపాలని అన్నారు. అధికారులు ప్రజలకు అన్ని విధాలా సహాయ సహకారాలను అందిస్తారని తెలిపారు. ప్రతి వార్డులో కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఎవరు ఇబ్బంది పడవద్దన్నారు. జనవరి 6వ తేది వరకు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీని ముఖ్య ఉద్దేశం ప్రజల వద్దకే వెళి సంక్షేమ పథకాలు, వారి సమస్యలను దరఖాస్తుల రూపంలో స్వీకరించ నున్నట్లు చెప్పారు. మహాలక్ష్మి, గృహాలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు తదితర గ్యారంటీ స్కీముల కొనసాగింపు కోసం ప్రజల నుండి 8 రోజుల పాటు దరఖాస్తులు తీసుకున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న ఈ కార్యక్ర మాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, బాధ్యతా యుతంగా విజయవంతం చేయాలని కోరారు. తెల్లరేషన్ కార్డు లేని వారు సైతం స్కీములకు దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. గతంలో పింఛను తీసుకుంటున్న వారు దరఖాస్తు చేయ నవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆరుగ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తాం

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-అర్హులందరి నుండి దరఖాస్తుల స్వీకరణ**

**-అవకతవకలకు పాల్పడితే ఇంటివారినైనా సరే ఉపేక్షించేది లేదు**

**-ఇచ్చిన హామీలన్నింటిని సద్వినియోగం చేసుకోవాలి**

*చిట్యాల, డిసెంబర్ 28, ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ఈమేరకు మండలకేంద్రంలోని పిఏసిఎస్ ఆవరణలో సీఈఓ విజయలక్ష్మి అధ్యక్షతన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గురువారం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ఆరు గ్యారంటీల పథకాలను ఖచ్చితంగా అమలు చేయడానికి కృతనిశ్చయంతో ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన డిసెంబర్ 9న ఆరు గనఆయరంటీల్లోని మహలక్ష్మి పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో రూ.10లక్షల వరకు వైద్యం ఖర్చులను పెంచడం జరిగిందని తెలిపారు. అనంతరం 56మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి దావు



వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, ఎంపిడిఓ రామయ్య, తాసీల్దార్ సుమన్, ఇంచార్జ్ అధికారి సాయికిరణ్, పర్యవేక్షణ అధికారి రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు సుచరిత రెడ్డి, రవి కుమార్, సర్పంచ్‌లు కామిడి రత్నాకర్ రెడ్డి, పూర్ణచందర్ రావు, ముకిరాల మధువంశీ కృష్ణ, సాంభలక్ష్మి, సాంభమూర్తి, కసిరెడ్డి సాయిసుధా-రత్నాకర్ రెడ్డి, ఎంపిటీసీలు కటుకూరి పద్మ, అనిల్, కో-ఆప్షన్ సభ్యుడు ఎండి రాజ్‌మహ్మద్, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, ఏఎన్ఎం, ఆశావర్కర్లు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ వార్షిక సమావేశం

*మహబూబాబాద్,డిసెంబర్28,ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా పోలీస్ వార్షిక నివేదిక-2023ను గురువారం జిల్లా ఎస్పి సంగ్రామ్ సింగ్‌జి పాటిల్ విడుదల చేశారు. ఈ సంద ర్భంగా 2023లో జిల్లాలో 10హత్య కేసులు, 222ఆస్తిసంబందిత నేరాలు, 6నెర పూరిత నరహత్యలు, 10గంజాయి కేసులు, 51సైబర్ నేరాలు నమోదు అయ్యాయని గత సంవత్సరంలో 27హత్య కేసులు, 205ఆస్తి సంబందిత నేరాలు, 11 నేరపూరిత హత్యలు, 59సైబర్ నేరాలు జరిగాయన్నారు. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ యేడాది అన్ని కేసుల్లో తగ్గుముఖం పట్టాయన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా 2023లో 6205మందిని పాత నేరచరిత్ర గలవారిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నాటి నుండి జిల్లా పోలీస్ బలగాలు



ఏరియా ఆదిపత్య పార్టీలను నియమించి కూంబింగ్ ఆపరేషన్‌లు నిర్వహించామన్నారు. మహబూ బాబాద్‌జిల్లా తీవ్రవాద ప్రభావిత జిల్లా కావడంతో విధ్వంసకర సంఘటనలు జరుగకుండా క్రమంతప్పకుండా తనిఖీలు చేశామన్నారు. ఎన్నికల్లో ఏ ఒక్క అసాంఘిక సంఘటనలు జరుకుండా పోలీస్ బలగాలు విధులు నిర్వహించా రన్నారు. 2023 సంవత్సరంలో మొత్తం 1543కేసులలో తుది తీర్పు వెలువడగా అందులో 501కేసుల్లో నేర నిరూపణ జరిగిందన్నారు. 2023 సంవత్సరంలో 222 ఆస్తి సంబంధిత నేరాలలో 1,76,24,101 విలువ గల నగదు, ఆభరణాలు దొంగిలించబడగా 114 కేసులు గుర్తించబడి 90,76,741 రూపా యలు రికవరి చేయబడిందన్నారు. 2023 సంవ్సతరంలో 56 ఎస్సి,ఎస్టి కేసులు నమోదు కాగా అందులో 33 బాధితులకు మొదటి స్టేజ్‌లో 10లక్షలు, రెండవ స్టేజ్‌లో 10లక్షలు జిల్లా కలెక్టర్ పరిహారం ఇచ్చారన్నారు. ఈ యేడాదిలో 278రోడ్డు ప్రమాధ కేసులు నమోదు కాగా అందులో 126మంది మరణించారని మిగిలిన వారు గాయపడ్డారన్నారు. గత సంవత్స రంలో పోల్చుకోగా రోడ్డు ప్రమాధాలు 0.35శాతం తగ్గాయన్నారు. 2023లో ఎన్‌ఫోర్స్ మెంట్‌లో మొత్తంగా 1122కేసులు నమోదు అయ్యా యన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి జోగుల చెన్నయ్య, డిఎస్పి సత్య నారాయణ, తొర్రూరు డిఎస్పి, టౌన్ సిఐ సతీష్, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సోమేశ్వరుడి హుండీ ఆదాయం రూ.24.79లక్షలు

*పాలకుర్తి, డిసెంబరు 28 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలోని ప్రముఖ ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రమైన స్వయంభూ శ్రీ చండికా సమేత సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.24లక్షల 79వేల 478 వచ్చినట్లు ఈవో బి.లక్ష్మీప్రసన్న తెలిపారు. 2023, ఆగస్టు 11నుంచి డిసెంబరు 28వరకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలు 140రోజుల ఆదాయాన్ని గురువారం ఆలయం కళ్యాణ మండపంలో దేవాదాయ, ధర్మాదాయశాఖ భువనగిరి ఇన్‌స్పెక్టర్ బి.సుమతి పర్యవేక్షణలో లెక్కించారు. ఇందులో అమెరికా కరెన్సీ నోట్లు 40 325డాలర్లు వచ్చినట్లు ఈవో తెలిపారు. హుండీ లెక్కింపులో అర్చకులు, సిబ్బంది, మహబబాద్‌కు చెందిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర సేవా ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా ప్రతి పేదకి ప్రభుత్వ పథకాలను అందజేస్తాం..

మొదటి పేజి తరువాయి:



కుమార్, డిఎస్పీ అడ్లూరి రాములు, ఎంపిపి రజిత, ఉపాధ్యక్షులు విడిదినేని అశోక్, డిఆర్‌డిఓ పురుషోత్తం, తాసీల్దార్ సాయిని సతీష్ కుమార్, యంపిడిఓ లెక్కల అరుంధతి, సర్పంచ్‌లు నారగాని దేవేందర్ గౌడ్, ఆగమ్మ, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ అన్నారం బ్యారేజీల సందర్శన

మొదటి పేజి తరువాయి:



జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ మంత్రుల పర్యటన ప్రదేశాలను పరిశీలించి చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ పలు సూచనలు చేశారు. మంత్రుల పర్యటన నేపథ్యంలో అధికారులు వారికి కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్‌డిఓ నారాయణ. డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డి, ఈఈ తిరుపతి రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలి..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలనకు సంబంధించి పోలీస్ బందోబస్తు, ప్రజాపాలన నిర్వహణ తీరును జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే గురువారం పరిశీలించారు. ఇందులో భాగంగా జిల్లాకేంద్రంలోని సుభాష్ కాలనీ, రాంనగర్, మున్సిపల్ వార్డులో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని, అదేవిధంగా కాటారం మండలంలోని మద్దులపల్లి, ధన్వాడ గ్రామాల్లో ఎస్పీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా అర్హులైన ప్రజలు స్వేచ్ఛగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కిరణ్ ఖరే కోరారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం సిఐలు రామ్ నర్సింహారెడ్డి, పొన్నమనేని రంజిత్‌రావు, కాటారం ఎస్సై మ్యాక అభినవ్ పాల్గొన్నారు.